# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 16, జనవరి 2025 | 16 పేజీలు


## కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి



16లో.. కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

2 లో..

# నకిలీ వ్యాపారం..



- బ్రాండెడ్ అంటూ మాయ జాలం
- ఎలక్ట్రికల్, కిరాణం, ప్లాస్టిక్, వ్యవసాయ మోటార్స్, సూపర్ మార్కెట్ లలో నకిలీ వస్తువులు
- ఐఎస్ఐ బ్రాండెడ్ అంటూ వ్యాపారులు నిలువు దోపిడీ
- మోసపోతున్న వినియోగదారులు
- రాజస్థాన్ ఒరిస్సా వ్యాపారులే కిలకం
- బిల్లులు లేకుండా కోట్లలో సాగుతున్న జీరో వ్యాపారం
- కరువైన అధికారుల తనిఖీలు

**జగిత్యాలబ్యూరో, ప్రభాతవార్త:** నకిలీ వస్తువులను ఐ ఎస్ ఐ బ్రాండ్ లంటూ వినియోగదారులను మోసం చేస్తూ కోట్లలో జీరో వ్యాపారం చేస్తున్న అనేక దుకాణాలను సంబంధిత అధికారులు తనిఖీలు చేయకపోవడం తో పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి తో పాటు 20 మండలాలు ఉన్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో అనేక వ్యాపార సంస్థలు ఉండగా ఇతర జిల్లాల నుండి అనగా లక్షట్ పేట జన్నారం పెద్ద పెళ్లి ఖానాపూర్ మంచిర్యాల తదితర ప్రాంతాల నుండి జగిత్యాలకు అనేకమంది వినియోగదారులు తమతమ అవసరాల నిమిత్తం బట్టలు కిరాణం ఎలక్ట్రిక్ వస్తువులు, వ్యవసాయ మోటార్లు పైపులు తదితర సామాగ్రి కొనుగోలుకై వస్తుంటారు. జగిత్యాల జిల్లాలో రాజస్థాన్, ఒరిస్సా, మార్వాడి, వ్యాపారులే , హోల్సేల్ నుండి మొదలుకొని రిటైల్ వ్యాపారం ఎక్కువగా చేస్తున్నారు.

# లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

2 లో..



## మార్ట్ గేజ్ డాక్యుమెంట్ కోసం రూ.5 వేలు లంచం

**మెట్పల్లి, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మెట్పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిపోద్దిన్ బుధవారం పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కింది స్థాయి సిబ్బంది ద్వారా రూ.5 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పీ రమణమూర్తికి పట్టుబడ్డారు.వివరాల్లోకి వెళితే.. బాధితుడు సుంకే విష్ణు, ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. పట్టణంలో ని సాయిరాం కాలనీలో ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణు అనే వ్యక్తి తన స్థలం బ్యాంక్ లో తనఖా పెట్టి రుణం తీసుకోవడానికి డిసెంబర్ 28న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మార్ట్ గేజ్ చేయించాడు.



# ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

16లో..

## పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి నియోజక వర్గ స్థాయి సమన్వయ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గణతంత్ర దినోత్సవం ఈ నెల 26న నుంచి ప్రభుత్వం ప్రారంభించే 4 నూతన కార్యక్రమాల ద్వారా పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం అమర్ చంద్ కల్యాణ మండపంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..



16లో..

# నకిలీ వ్యాపారం..

మొదటి పేజి తరువాయి..

స్థానిక వ్యాపారస్తుల కంటే తక్కువ ధరలకు సామాగ్రిని విక్రయిస్తుండటంతో రాజస్థాన్ వ్యాపారులతో పోటీపడలేక ఎంతోమంది స్థానిక వ్యాపారస్తులు తమ వ్యాపారాలు సాగక అప్పులపాలవుతున్నారు. జగిత్యాల జిల్లాలో ప్రధానంగా రాజస్థాన్ వ్యాపారులు నిర్వహించే ఎలక్ట్రికల్ షాపులు, కిరాణం షాపులు, ప్లాస్టిక్ షాపులు, వ్యవసాయ మోటార్స్ పైపులు, దుకాణాలు కేంద్రంగా ఈ అక్రమాల దందా సాగుతోంది. కొన్ని సంవత్సరాలుగా రాజస్థాన్, ఒరిస్సా వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ వారి దోపిడీని నియంత్రించే వారే కరువయ్యారు. బ్రాండెడ్ పేరుతో నాసిరకం సామాగ్రిని అంటగడుతున్నప్పటికీ వినియోగదారులు అది బ్రాండెడ్ వస్తవేనా నకిలీదా.. తెలియ కసతమతమవుతున్నారు. నకిలీ సామాగ్రి విక్రయించే వ్యాపారులు బిల్లులు లేకుండానే జీరో దందాకు పాల్పడుతున్నారు. ఓ వైపు బిల్లులు లేకుండా జీరో వ్యాపారం.. మరోవైపు సాసిరకం సామాగ్రితో వినియోగదారులను నిలువునా మోసగిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు నిద్రావస్థలో ఉండగా వినియోగదారులు మోసపోతున్నారు.

**వినియోగదారులకు నాసిరకం ఎలక్ట్రికల్ సామాగ్రితో రూ. కోట్ల దందా......**

రాజస్థాన్ , ఒరిస్సా వ్యాపారులు నిర్వహిస్తున్నఎలక్ట్రికల్ సామాగ్రి విక్రయాలలో రూ.కోట్లరూపాయల దందా సాగుతోంది. పేరుకు బ్రాండెడ్ ఎలక్ట్రికల్ సామాగ్రి పేరుతో హెల్సేల్, రిటైల్ షాపులు, ఏర్పాటు చేస్తున్నప్పటికీ వాటిలో అత్యధికంగా నాసిరకం సామాగ్రినే అమ్ముతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు బ్రాండెడ్ కంపెనీ లఅట్ట పెట్టెలతో వినియోగదారులను మోసగిస్తుం డంగా మరోవైపు బ్రాండెడ్ కంపెనీలైన కేబుళ్లలో కొన్నింటిలో నాసిరకం కేబుళ్లను పెట్టి అమ్ముతున్నట్లు తెలిసింది. అలాగే ప్యాకింగ్లో ఉండే కేబుళ్లలో 50, 100 మీటర్లకు బదులుగా 45, 90 మీటర్ల బండిల్స్ను పెడుతున్నట్లు సమాచారం. కేబుల్ వైర్ల గేజ్ విషయంలో కూడా తేడాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అదే విధంగా స్విచ్లు, పైపులు, ట్యాంకులు ఇలా గృహాలకు అవసరమైన ఎలక్ట్రికల్, హార్డ్వేర్ సామాగ్రి విక్రయాలలో వినియోగదారులను రాజస్థానీయులు నిలువునా మోసగిస్తున్నారు.

**బిల్లులు లేకుండా జీరో వ్యాపారం....**

రాజస్థాన్ వ్యాపారులు నిర్వహించే ఎలక్ట్రికల్ షాపులు, బట్టల దుకాణాలు, ప్లాస్టిక్ షాపులు కిరాణా షాపులు సూపర్ మార్కెట్ తదితర దుకాణాలకు సంబంధించి ఎక్కువ మొత్తంలో బిల్లులు లేకుండానే జీరో వ్యాపారం నిర్వహిస్తూ ప్రభుత్వానికి కో ట్లరూపాయల జీఎస్టీ ఆదాయానికి గండి కొడుతున్నారు. అంతేకాకుండా నకిలీ కిరాణా వస్తువులు గోధుమపిండి జెమిని చాపత్త చక్కెర, తదితర అనేక పిండి వంటకాలతో పాటు చిన్నపిల్లలు తినే కురుకురే వస్తువుల మొదలుకొని అనేక నిత్యవసర సరుకులు మకిలి తో పాటు ఎలాంటి బిల్లులు లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి జిఎస్టి ఎగవేస్తున్నట్లు సమాచారం వీటన్నింటిని తనిఖీ చేయాల్సి నసంబంధిత అధికారులు నిద్రావస్థలో ఉండడంతో ఆయా వ్యాపారులు మరింతగా రెచ్చిపోతూ త మవ్యాపారాన్ని మరింతగా విస్తృతం చేస్తున్నారు.

**జీరో దందాకు కేరాఫ్ గా నిలుస్తున్న రాజస్థాన్, ఒరిస్సా వాసులు..**

ఎలక్ట్రిక్ వస్తువులు పైపులు వ్యవసాయ మోటార్లు పైపులు ప్లాస్టిక్ వస్తువులు కిరాణా సమానులు , సూపర్ మార్కెట్ బట్టల షాపులు ఇదే అదునుగా భావించిన మొబైల్ పోచేస్ నిర్వాహకులు దర్జాగా జీరో దందాకు పాల్పడుతూన్న ఉన్న అడిగేవారు లేరు.. అడ్డుకునే వారు ఎవరు లేకుండా పోయింది గత కొన్నేళ్లుగా జీరో దందాకు కేరాఫ్ గా నిలుస్తున్నారు రాజస్థాన్, ఒరిస్సా వాసులు. వీరు నిర్వహించే ఏ వ్యాపారాల్లో నైనా ప్రాధాన్యతనిచ్చి త మకార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే ఎలక్ట్రికల్, బట్టలు, కిరణ షాపులు ప్లాస్టిక్ షాపులు సూపర్ మార్కెట్లు, వ్యవసాయ కరెంట్ మోటర్లు పైపులు ,స్వీట్ షాపుల్లో రాజస్థాన్, ఒరిస్సా వాసు లఅక్రమ దందా ఎక్కువగా నడుస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు న కిలి వ్యాపారం చేస్తూ మకిలి వస్తువులైన హార్డ్వేర్ షాపులు, విద్యుత్తు షాపులు ,ప్లాస్టిక్ షాపులు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లో ,విద్యుత్తు మోటార్లు పైపులు, బట్టల దుకాణాలు, స్వీట్ షాపులలో తోపాటు తదితర దుకాణాలు నిర్వహిస్తూ వాటిలో విక్రయిస్తున్న వస్తువులను ఇతర రాష్ట్రాల నుండి ఐఎస్ఐ బ్రాండ్ల పేరుతో నకిలీ వస్తువులు తేవడం వినియోగదారులను మోసం చేయడం జీఎస్టీ తో పాటు ప్రభుత్వ చెల్లించే పన్నులు చెల్లించకపోవడాన్ని వెంటనే అరికట్టాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

## లంచం తీసుకుంటూ.. ఏసీబీ కి చిక్కిన సబ్ రిజిస్ట్రార్



మొదటి పేజి తరువాయి..

ఇట్టి డాక్యూమెంట్ తీసుకోవడానికి రిజిస్ట్రార్ అసిపొద్దిన్ రూ.10 వేలు లంచం డిమాండ్ చేయగా... డాక్యూమెంట్ అసిస్టెంట్ రైటర్ ఆర్మూర్ రవి ద్వారా రూ.5 వేలకు ఒప్పందం కుదిరింది.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా..డబ్బులు చెల్లిస్తున్న సమయంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి,అటెండర్, డాక్యూమెంట్ అసిస్టెంట్ రైటర్ లతో పాటు సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దిన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి తెలిపారు.లంచం తీసుకున్నట్లు కెమికల్ పరీక్ష లో నిర్దారణ కాగా.. మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ అసిస్టెంట్ రైటర్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఏది ఏమైనా...... రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కింది స్థాయి సిబ్బంది ద్వారా పై స్థాయి అధికారులకు చేతులు తడిపితేనే రిజిస్ట్రేషన్ చేస్తారని,లేదంటే డాక్యూమెంట్ లో ఇది లేదు, అది లేదు అని కొర్రి పెడతారని జగమెరిగిన సత్యం.డాక్యూమెంట్ లు సరిగా లేని వాటి రిజిస్ట్రేషన్ చేయాలంటే సబ్ రిజిస్ట్రార్ సెలవులో ఉన్న సమయంలో ఇంచార్జి బాధ్యతలు నిర్వహించే అధికారి కి రోజు వారి కంటే ఎక్కువ మొత్తంలో డాక్యూమెంట్ లు రిజిస్ట్రేషన్ కోసం వస్తాయని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## మాదిగల మహా ప్రదర్శన విజయవంతం చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ లో మాదిగ కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుడు రామంచ భరత్ ఆధ్వర్యంలో పలువురు డప్పు కళాకారులు ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు డప్పులు వాయిస్తూ, పాటలు పాడుకుంటూ ర్యాలీ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభు, రాం రాజేశ్వర్, యంఎస్పి రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, ఇల్లందుల సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, బొడ్డు ఐలయ్య, బత్తుల రాజలింగం, మొలుగూరి కొమరయ్య, దానంపల్లి ఐలయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, బొరగాల సారయ్య, ఆకునూరి అచ్యుత్, మేకల మొగిలయ్య, కుక్కముడి సంపత్ పాల్గొన్నారు.

## ఈనెల 16 నుండి 20 వరకు వ్యవసాయ యోగ్యం కానీ భూముల సర్వే

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు ప్రక్రియ కోసము నేటి నుండి ఐదు రోజుల పాటు తేదీ 16.01.2025 నుండి 20.01.2025 వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సర్వే నిర్వహించబడుతుందని జమ్మికుంట మండల తహాశీల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ఇవ్వబడిందని రైతు సోదరులు గమనించి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. 16న విలాసాగర్, సైదాబాద్ గ్రామాలలో 17న మడిపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో 18న వావిలాల, జమ్మికుంట 19న తనుగుల 20న ధర్మారం, కోరపల్లి గ్రామాలలో సర్వే జరుగుతుందని వారు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు...

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ సందర్భంగా జమ్మికుంట బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కౌశిక్ రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. భేషరతుగా అక్రమ కేసులు ఎత్తి వేయాలన్నారు. లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పోలీసుల అదుపులో బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్లు జుగురు సదానందం, పొనగంటి మల్లయ్య, మొలుగూరి మొగులయ్య తదితరులు ఉన్నారు.

## వైభవంగా సంక్రాంతి పండుగ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సంక్రాంతి పర్వదినం సందర్భంగా జరిగిన సంక్రాంతి వేడుకలు ప్రజల ఆనందోత్సాహాల మధ్య మంగళవారం ఘనంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని నూతన ఆంజనేయస్వామి దేవాలయ కమిటి చైర్మన్ కొలిపాక శంకర్, వైస్ చైర్మన్ బల్లు పున్నం చందర్, డైరెక్టర్లు ప్రతాప నాగరాజు, భూసారపు శంకర్ తదితరులు వేడుకలకు ఏర్పాట్లు నిర్వహించారు. దేవాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరింపజేశారు. భక్తుల తాకిడిని తట్టుకోవడానికి ప్రత్యేక భారికేట్లను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం డాన్స్ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో పిల్లలచే కూచిపూడి నృత్య ప్రదర్శన పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల ఆనవాయితి ప్రకారం ఆరెవాడ, ప్రతాపవాడ, ఇతర వాడల నుండి ఊరేగింపు బండ్లు అందంగా అలంకరింపజేసి డప్పు చప్పుళ్లతో అందమైన విద్యుద్దీపాలతో రథాలను సిద్ధం చేశారు. వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముత్యం రాజు, కుమారస్వామి, ప్రతాప మంజుల తదితరులు పాల్గొన్నారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సంక్రాంతి వేడుకలకు ప్రత్యేక అతిథిగా వచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఊరేగింపు రథాలను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూనస్ అలీ, పలువురు మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, పోలీసులు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి 59 వ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి తో మార్కెట్ డైరెక్టర్ సునీల్ లు మాట్లాడుతూ ఆయన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, నేతలు చిన్నాల ఐలయ్య, మిరియాల సమ్మిరెడ్డి, ఆవాల రామకృష్ణ, గొట్టే రాజయ్య, రాంగోపాల్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పరిశీలన పై అధికారుల సమావేశం

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అందించే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఆహార భద్రత కార్డుల పరిశీలనతో పాటు తుది జాబితాను సిద్ధం చేయడానికి రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, గ్రామ పంచాయితి కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల తో మంగళవారం ఎంపిడిఓ ఎం. శ్రీధర్ అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి కొమురయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 19 వ తేదీ వరకు అధికారులకు కేటాయించిన గ్రామాల్లో పారదర్శకంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. తుది జాబితాలో లబ్ది దారులను ఈ నెల 21 నుండి 23 వరకు ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీల్లో సభ నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాస్, ఉప తహాశీల్దార్ నిజామొద్దిన్, ఎంపీఓ సురేందర్, పశు వైద్య అధికారి, పంచాయితీ కార్యదర్శు లు పాల్గొన్నారు.

## సభలో హామీ ఇచ్చి.. మోసగించిన ముఖ్యమంత్రి..

రాష్ట్ర కో ఆర్డినేటర్

వీణవంక, ప్రభాత వార్త: ఎస్సీ వర్గీకరణ కు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తానని నిండు శాసన సభలో హామీ ఇచ్చి మాల ఎమ్మెల్యేలు వివేక్, నాగరాజు, మేడి సత్యం లాంటి మాటలకు తలొగ్గి నేటి వరకు అమలు చేయకుండా మోసగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎంఆర్పిఎస్ కళా బృందం రాష్ట్ర కో ఆర్డినేటర్ రామంచ భరత్ విమర్శించారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తిరిగి మాదిగల సత్తా చాటేందుకు వచ్చే నెల 7 వ తేదీన లక్ష డప్పులు, వెయ్యి గొంతుకలతో ఏర్పాటు చేసిన మహా సభను విజయవంతం చేసేందుకు ప్రతి మండలం నుండి డప్పులతో కదిలి రావాలని ఎంఆర్పిఎస్ కళా బృందం రాష్ట్ర కో ఆర్డినేటర్ రామంచ భరత్ చేపట్టిన పాదయాత్ర అందులో భాగంగా వీణవంక మండలం చేరుకుంది. ఈ సందర్భంగా మండల ఎంఆర్పిఎస్ నేతలు, మాదిగ మాజీ ప్రజా ప్రతినిధులు డప్పు చప్పుళ్ళు తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ మండలం నుండి ఇంటికో డప్పు తో తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి అంబాల మధునయ్య, మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు కొమురయ్య, సారయ్య, శ్రీనివాస్, రమేష్ లతో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

# గుట్టుగా నాటు సారా అమ్మకాలు ?

**- సారాకు బానిసలవుతున్న యువకులు**

**- అమ్మకాలను అరికట్టాలని కోరుతున్న ప్రజలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలో గుట్టుగా నిషేధిత నాటుసారా అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం. గ్రామాల్లోని మారుమూల ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలను కేంద్రంగా చేసుకొని గుడుంబాను తయారు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ మార్గాల ద్వారా గుడుంబా తయారీకి కావాల్సిన ముడి సరుకును ఎక్కువ మొత్తం పొంది నిల్వ చేసుకొని కొందరు గుడుంబా తయారు చేస్తున్నారు. తయారు చేసిన గుడుంబాను మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. అయితే గతంలో గుడుంబాకు అలవాటు పడ్డ వారే కాకుండా కొంత మంది యువకులు కూడా ఈ గుడుంబాకు కొత్తగా అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. మద్యం కొనుగోలు చేయలేని వారి పరిస్థితిని ఆసరాగా చేసుకున్న కొందరు మళ్లీ గ్రామాల్లో గుడుంబాను తయారు చేస్తూ గుట్టు చప్పుడు కాకుండా జోరుగా అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో గుడుంబా తయారీ, అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా గుడుంబా తయారు చేసి, అమ్మకాలు జరుపుతున్నట్లు విమర్శలు చేస్తున్నారు. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో గుడుంబా సేవించే యువకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. గుడుంబా సేవించి అనారోగ్యాల భారీన పడుతున్నారని, గ్రామాల్లో గుడుంబా మళ్లీ తయారు చేసి, విక్రయిస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గ్రామాల్లో గుట్టు చప్పుకాకుండా జరుగుతున్న గుడుంబా అమ్మకాలపై దృష్టి సారించి, అమ్మకాలను అరికట్టాలని, తయారు చేసి అమ్మకాలు జరుపుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, మహిళలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## సుద్దాలలో వాలీబాల్ పోటీలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



అల్వాల వెంకటేష్ జ్ఞాపకార్థం మండలంలోని సుద్దాల గ్రామంలో మండల స్థాయి వాలీ బాల్ పోటీలను బుధవారం నిర్వహించారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పోటీల్లో 22 జట్లు పాల్గొనగా, మొదట స్థానం కైవసం చేసుకోగా, రెండవ స్థానంలో సుద్దాల జట్టు నిలిచింది. ఈ జట్లకు మార్కెట్ కమిటీ డైరెక్టర నాయిని ప్రభాకర్ రెడ్డి ప్రథమ బహుమతి రూ.1000, రెండో బహుమతి రూ.500 నగదును అందజేశారు. జట్టు నిర్వహణకు స్థానిక బిఆర్ఎస్ నాయకుడు కచ్చకాయల మహేష్ రూ.2500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీసరి శ్రీనివాస్, ఉప్పుల అంజయ్య, వంగల భూమేష్ గౌడ్, నీరటి సురేష్, దొబ్బల ప్రవీణ్, విజయ్, దొబ్బల మహేష్ తదితరులున్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి ఏసి బహుకరణ

రామగిరి ప్రభాతవార్త:



సెంటినరీ కాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటుచేసిన అమ్మవారి లక్ష పసుపు కొమ్ముల కుంకుమార్చన పూజలో కల్వచర్ల గ్రామస్తులు రేండ్ల శారద కుమారస్వామి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలో రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ప్రతి శుక్రవారం నిత్య ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారి సేవలను గుర్తించి ఆలయ ఇంచార్జ్ దొంతుల సురేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కల్వచర్ల ఆర్యవైశ్యులు, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి గర్భగుడిలో ఒక ఏసీ కావాలి అని దంపతులిద్దరిని అడగగా వెంటనే స్పందించి 25,000 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, వారు ఎంచుకున్న రంగంలో అన్నింట విజయం సాధించాలని ఆ అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ కోరారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు రావికంటి గుండయ్య, జనరల్ సెక్రెటరీ బెజవాడఅశోక్, ఉపాధ్యక్షులు గుండ శంకరయ్య, జిల్లా ఆర్యవైశ్య ప్రెసిడెంట్ నలమాను ప్రభాకర్, సలహాదారులు గుండ శ్రీనివాస్, ఆలయ పూజారి విజయశర్మ పాల్గొన్నారు.

## వార్త పత్రికల ద్వారా ప్రజల్లో చైతన్యం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



వార్తాపత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం కలుగుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్త దినపత్రిక కు సంబంధించిన నూతన క్యాలెండర్లను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ వార్త దిన పత్రిక దశాబ్దాల కాలం నుండి వార్త కథనాల ద్వారా సమాజానికి మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్ ,జక్కు రవీందర్, చీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్ , నగునూరి నర్సగౌడ్ , అప్పం తిరుపతి , ధర్మపురి, బుగ్గారం వార్త దినపత్రిక పాత్రికేయులు రేణికుంట రమేష్, ఏలేశ్వరం గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాల మల్లన్న దేవాలయం అభివృద్ధికి 20 వేల విరాళం

మంథని ప్రభావార్త :



మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు భగత్ నగర్లో స్వయంభూగ వెలిసిన మహిమాన్విత శ్రీ చెన్న పర్వతాల మల్లన్న స్వామి ఆలయం అభివృద్ధి కోసం. పెండింగ్ లో ఉన్న వివిధ నిర్మాణ పనుల కోసం విశ్వబ్రాహ్మణ వీధికి చెందిన కాయితోజు సమ్మయ్య సంక్రాంతి పండుగ సందర్భంగా 20 వేల రూపాయల విరాళం అందించారు. 18వ సారి అయ్యప్ప మాలధారణ చేసిన నారికేళ స్వామి కాయితోజు సమ్మయ్య 20 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ మార్చ్ 31 దాకా!

గోదావరిఖని, ప్రభాతవార్త:

లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( ఎల్ ఆర్ ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31 , 2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే నగర పాలక సంస్థ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభ్నాగ లో సంప్రదించాలని కమీషనర్ (ఎఫ్ ఎసి) పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు.

# నేరాలు-దారుణాలు

## దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ పట్టణంలో నీ సిద్దార్థ నగర్ లో తాళం వేసిన ఇంటిలోకి రాత్రి సమయంలో తాళం పగులగొట్టి గుర్తు తెలియని దొంగలు చొరబడి ఇంటిలోని నగదు మరియు వెండి ఆభర ణాలు దొంగతనం చేసినారని ఎడపల్లి శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం తో వేలిముద్రల సహాయంతో నేరస్తున్ని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండు తరలించడం జరిగిందన్నారు. కేమ్మసరం సురేష్ 41 సంలు, ఎరుకల సుభాష్ నగర్, సిద్ధిపేట జిల్లా వాసిగా గుర్తించడం జరిగిందన్నారు. సిరిసిల్ల పట్టణం లో ఎవరైనా ఇంటికి తాళం వేసి పని పైన గాని, పండగలకు గాని వెళ్ళినట్లయితే పోలీస్ స్టేషన్ లో తప్పకుండ తెలుపాలన్నారు. ప్రతి ఇంటికి తప్పనిసరిగా సి సి కేమేరాలు పెట్టుకొని నేరనియంత్రణలో భాగాసమ్యులు కావాలన్నారు.

## ఖరీదైన వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఖర్చుతో కూడుకున్న వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఓ నిరుపేద మృతి చెందాడు. కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన దూర్ల చంద్రమొగిలి (42) ట్రాక్టర్ డ్రైవర్గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొంత కాలంగా లివర్కు సంబంధించిన అనారోగ్యానికి గురయ్యి చికిత్స పొందుతున్నాడు. అయితే వ్యాధి ముదరడంతో గత వారం రోజులుగా హైదరాబాద్లోని నిమ్స్లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చంద్రమొగిలికి భార్య రజిత, ఇద్దరు కూతుళ్లు అశ్విత (7), మహాన్య (5) ఉన్నారు. కాగా ఆ నిరుపేద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హార్ట్ స్ట్రోక్తో నవాబుపేట మాజీ సర్పంచ్ మృతి

గడిచిన పది రోజుల కిందట మాజీ ఉపసర్పంచ్ మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామ మాజీ సర్పంచ్ చెప్యాల వేణు తమ వ్యవసాయ పనుల్లో భాగంగా మంగళవారం రోజున ఉదయం సమయంలో పాలు పితకటానికి వెళ్ళిన క్రమంలో హఠాత్తుగా హార్ట్ స్ట్రోక్ రావండతో సమీప రైతులు హాస్పిటల్కు తరలించి చికిత్స అందించే లోపే మరొకసారి స్ట్రోక్ రావడంతో చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరిం చినట్లు తెలిసింది. వేణుకు భార్య, ఇద్దరు సంతానం కుమార్తె, కుమారుడు ఉన్నారు. గతంలో వేణు తండ్రి చెప్యాల లస్మయ్య కూడా గ్రామ సర్పంచ్గా పనిచేసి హార్ట్ స్ట్రోక్తో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మంకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కూతురు శ్రీపతిరెడ్డిలు కూడా స్వల్ప కాలంలో వేర్వేరు తేదీల్లో హార్ట్ స్ట్రోక్తో మరణించడం గ్రామస్థులను దిగ్భ్రాంతిలో పడేసింది. వేణు కుటుంబాన్ని సీపీఐ పార్టీ నాయకులు ఓదార్చి ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. గ్రామంలో హార్ట్స్ట్రోక్తో మాజీ ప్రజాప్రతినిధుల మరణాలు పెరుగుతుండటం పట్ల గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

## ఓదెలలో అయ్యప్ప స్వాముల శోభయాత్ర

ఓదెల ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ఉపవాసంతో దీక్ష పూర్తి చేసుకుని అయ్యప్ప శబరిమలకు బయలుదేరే క్రమంలో బుధవారం మనీ గురు స్వామి అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టినారు అనంతరం అయ్యప్ప స్వాములు గ్రామంలోని ప్రధాన రహదారుల గుండా అయ్యప్ప స్వాములు శోభాయాత్ర నిర్వహించి అయ్యప్ప స్వామి దర్శనానికి కేరళలోని శబరిమలకు బయలుదేరినారు అయ్యప్ప స్వాములు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ బండారి కుమార్ గోశెట్టి రాజేశం పందెన నర్సింగ్ మోటపోతుల అనిల్ వెంకటేష్ ఇతర అయ్యప్ప స్వాముల తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి వివిధ సంఘాల అధ్యక్షులు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అయ్యప్ప స్వాముల శోభ యాత్రలో పాల్గొన్నారు

# రంగు రంగుల ముగ్గులు.. గాలిపటాలతో చిన్నారుల ఆటలు

### కనుల పండువగా సంక్రాంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

మకర సంక్రాంతి వేడుకలను కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, భీమారం దల ప్రజలు మంగళవారం కనుల పండువగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు మహిళలు తమ ఇళ్ల ముందు వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెలు పెట్టారు. గ్రామాల్లోని రైతులు పంట పొలాల్లో ఆవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయం, శ్రీఅయ్యప్ప ఆలయం, శ్రీశివమార్ కొండయ కోటి నవదుర్గాలయం, మహదేవ స్వామి ఆలయాలతో పాటూ ఆయా మండలాల్లోని గ్రామాల్లో గల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేశారు. ఈ మేరకు చిన్నారులు గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందోత్సాహాలతో గడిపారు. పట్టణంలోని



శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కోరుట్ల వార్త



## శ్రీవేంకటేశ్వరాలయంలో "ఉంజల్ సేవా"

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయంలో ధనర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం "ఉంజలోసేవా" ఏకాంతసేవా ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూలతో అలంకరించిన ఊయలలో స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను ఉంచి ఏకాంత సేవ నిర్వహించారు. శ్రీవేంకటేశ్వర భజన మండలి సభ్యులచే ప్రత్యేక భజనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పసుపుబోర్డు ప్రకటన పట్ల పాలాభిషేకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పసుపు బోర్డు ప్రకటించిన ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వర్చువల్ పసుపు బోర్డును కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించడం పట్ల ప్రధాని మోదీ, ఎంపీ అరవిందల చిత్రపటాలకు పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసుపు బోర్డు ప్రకటించిన పట్ల ఇందూరు రైతుల పక్షాన, జాతీయ పసుపుబోర్డు చైర్మెన్‌గా నియమితులైన పల్లె గంగారెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైయం, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ హైతో ముంకిన్ హై

కోరుట్ల, ప్రభాతవార్త



ఇందూరు రైతుల పక్షాన వారి కోరిక మేరకు పసుపు బోర్డు ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, వర్చువల్‌గా పసుపు బోర్డు కార్యాలయంను ప్రారంభించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి మాట తప్పక మడమ తిప్పకుండా జాతీయ పసుపుబోర్డును తెచ్చిన మన ఇందూరి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవిందలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ తెలిపారు. జాతీయ పసుపు బోర్డు చైర్మెన్‌గా నియమితులైన పల్లె గంగారెడ్డిని శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

## బుగ్గారంలో ఘనంగా ముగ్గుల పోటీలు

బుగ్గారం ప్రభాతవార్త:



జనవరి జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో బుగ్గారం లోకల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది ఇట్టి పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి నక్క సహస్ర, ద్వితీయ బహుమతి రౌతు రేత్విక, మూడవ బహుమతి కంచర్ల అనూష లు గెలుపొందారు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ , ఓయూ నాయకులు కండ్లే మదన్ గార్ల చేతుల మీదిగా బహుమతులు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు జంగ శ్రీనివాస్, తాడేపు లింగన్న, మండల యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్ దాసర్తి పోసన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతి ప్రదానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అయిలాపూర్ గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో విజయం సాధించిన ఆర్ఆర్‌వై జట్టు, రన్నర్‌గా నిలిచిన జెబీవై జట్టులకు కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. యువత చదువుతో పాటూ క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు ఎలేటి మహిపాల్‌రెడ్డి, నాయకులు కరిపెల్లి అజయ్‌రెడ్డి, నగునూరి గంగాధర్‌గౌడ్, నక్క సుధీర్, కరిపెల్లి అజయ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

### పైడిమడుగులో...

సంక్రాంతి సంబురాల్లో భాగంగా మండలంలోని పైడిమడుగు గ్రామంలో అండర్ -19క్రికెట్ టోర్నీని తురగ సతీష్‌రెడ్డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టోర్నీలో 6జట్లు పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్‌లో జోగిన్‌పల్లి, పైడిమడుగు టీంలు పాల్గొనగా, పైడిమడుగు టీం విజయం సాధించింది. గెలుపొందిన పైడిమడుగు జట్టుకు ట్రోఫీని అందజేశారు.

## అలరించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం రోజున కరీంనగర్ ఇండియన్ ఫార్మసీ వారి ఆధ్వర్యంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కయ్యం తిరుపతి, మిత్రబృందం సహాయ సహకారాలతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. క్రీడాప్రాంగణం ఆవరణలో ముగ్గులు వేయుటకు అనువైన స్థలాన్ని శుభ్రపరిచి చక్కటి అందమైన రంగు రంగుల ముగ్గులు వేయటానికి వేదికను ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపుగా 50కు పైగా రక రకాలైన ముగ్గులను వేసి పండుగ ఆనందాలను పంచుకున్నారు. ప్రతిభ కనబరిచిన అద్భుతమైన ముగ్గులను మహిళా న్యాయనిర్ణేతలు గుర్తించి, గెలుపొందిన ప్రథమ బండి సంధ్య, ద్వితీయ మర్రి రజిత, తృతీయ దొబ్బల భవానీలకు నిర్వాహకులు బహుమతులు అందజేసినట్లు కయ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫార్మసీ నిర్వాహకులు నారాయణ, ప్రవీణ్, రాములతో బాటు ముగ్గుల పోటీలు, ఫన్నీ గేమ్‌లకు ఆర్గనైజర్లుగా వ్యవహరించిన ఈశ్వర్, చంద్రశేఖర్, శ్రీకాంత్, సంపత్, కైలాసం, మహేష్, సతీష్, సంతోష్, సాయి, సాంబయ్య, బ్రహ్మచారి, శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం అధ్యక్షునిగా రఫీ

### -భారీ ర్యాలీతో స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు

కోరుట్ల, ప్రభాతవార్త



ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జీ సమద్ బిన్ అబ్దత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షులు గులాం అహ్మద్ హుస్సేన్ కోరుట్ల ఎంఐఎం పార్టీ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు ఎండి రఫీని నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. నియామకపత్రం అందుకున్న రఫీకి ఎంఐఎం నాయకులు జీవన్ గార్డెన్‌లో నుండి కోరుట్ల ఎంఐఎం కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల కౌన్సిల్‌పై ఎంఐఎం జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ వాజిద్, హఫీజ్ ఖురేషి, అబ్దుల్ రహీం, సలాం, సురేష్, ఫయిజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని జ్ఞాపకార్థం క్రికెట్ పోటీ

మేడిపల్లి, ప్రభాతవార్త



జనవరి 11వ తేదిన ధర్మపురి నుండి జగిత్యాల వరకు వచ్చే రహదారి తక్కల్లపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొని కొండాపూర్ గ్రామానికి చెందిన దయ్యాల వంశీ కృష్ణ మరణించారు. ఆయన జ్ఞాపకార్థం కొండాపూర్ గ్రామానికి చెందిన స్నేహితులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో గెలిచిన టీంకు మొదటి బహుమతి రూ. 2016, రన్నర్‌కు రూ. 1016లు అందజేశారు. చిన్ననాటి మిత్రులు తన మిత్రుడు లేడు అనే ఆలోచన రాకుండా ఉండాలంటే మిత్రులు ఒక్కటికి గురికావద్దని యువత ఆటలపై దృష్టి పెట్టి జీవితంలో ముందుకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగరి వినయ్, మానుపాటి వినయ్, వంశీ, రాఘవేంద్ర, సుందర్, ప్రవీణ్, మనోహర్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన దశాబ్దాల పసుపు రైతుల కల

**-పసుపు బోర్డు ఏర్పాటుతో పాలాభిషేకం**
**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బిజెపి మండల అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య**

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో బీర్పూర్ బిజెపి మండల శ్రేణుల ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి పశు బోర్డు ఏర్పాటు పై ఆనందంతో దశాబ్దాల రైతుల కళ నెరవేరిన వేల రైతుల ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడేపు నర్సయ్య మాట్లాడుతూ బిజెపి మాట ఇస్తే తప్పని పార్టీ అని మరోసారి రుజువు అయిందని గతంలో బాండ్ పేపర్ రాసిస్తే చాలామంది విమర్శించారని విమర్శలను తిప్పికొట్టడంలో అరవింద్ తనకు తానే సాటి అని నిరూపించారు అని రైతుల నాయకుడు జననాయకుడు రైతుల పక్షపాతి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అని పసుపుబోర్డు ఏర్పాటుతో బీర్పూర్ మండలంలో రైతులకు చాలా మేలు చేకూరు తుందని ఇకనుండి అంతర పంటగా కూడా పసుపును సాగు చేసుకోవచ్చని ఇంటర్నేషనల్ మార్కెట్ చేసుకునెందుకు కూడా రైతులందరికీ మంచి వ్యాపార అవకాశం గా ఉందని ఇంత మంచి అవకాశం కల్పించిన ధర్మపురి అరవింద్ కి బీర్పూర్ మండల బిజెపి నాయకులు రైతుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలిపారు. నిజమామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు ఇచ్చిన నరేంద్ర మోడీ మరియు పట్టు విడువని విక్రమార్కుడిలా పసుపు బోర్డు లక్ష్యంగా పట్టుబట్టి పసుపు బోర్డు సాధించి తీసుకొచ్చిన ఎంపీ ధర్మపురి అరవింద్ మరియు మోడీ కి సాధన కృషి చేసిన టువంటి బిజెపి శ్రేణులకు ధన్యవాదములు తెలి పారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నరసయ్య. ఉపాధ్యక్షులు భూపతి నర్సింగ్. మండల ఇంచార్జి పాత రమేష్. గర్షకుర్తి రమేష్. కోశాధికారి మాడిశెట్టి శ్రీనివాస్. బూత్ అధ్యక్షులు మామిడిపల్లి లింగన్న. ఉయ్యాల స్వామి. మంగారపు శ్రీనివాస్. పసే రంజిత్. సీనియర్ నాయకులు కంది రమేష్. మిట్టపల్లి రామన్న. ఆర్శకోట రమేష్ బాబు, బండారి రవి. కొండ మల్లేష్. మహేష్. నరసయ్య. మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పోలీస్ ఆఫీసర్స్‌కు సిబ్బందికి నేడు స్పోర్ట్స్ మీట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల: జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ కవాతు మైదానంలో గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీస్ అధికారులకి, సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపడం కోసం ఈ పోలీస్ వార్షిక స్పోర్ట్ మీట్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.

## తండ్రి సౌదీలో.. కుమారుడు ఆసుపత్రిలో

–బోన్ మారో మార్పిడి దాతను సౌదీ నుంచి రప్పించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం 29వ వార్డు కు చెందిన కుక్కల చిన్న భీమయ్య వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలోని దమ్మామ్ లో అక్రమ నివాసిగా చిక్కుపోయాడు. అతని కుమారుడు సునీల్ బోన్ మారో (ఎముక మూలుగు) వ్యాధితో ఆసుపత్రి పాలయ్యాడు. బోన్ మారో మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్యను సౌదీ నుంచి రప్పించాలని అతని భార్య గంగ లక్ష్మి కాంగ్రేస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి సహాయంతో సీఎం ఏ. రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. చికిత్సకు కావలసిన డబ్బు కోసం తమ ఇల్లు అమ్మడానికి కూడా భీమయ్య ఇండియాకు రావలసిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. సౌదీ లో ఉన్న సామజిక సేవకులు గాజుల నరేష్ స్థానిక అధికారులతో పాటు రియాద్ లో ఉన్న ఇండియన్ ఎంబసీ తో సమన్వయం చేస్తున్నారు.

## ప్రభుత్వ పథకాలకై పెట్టిన దరఖాస్తులను త్వరగా విచారించాలి

అదనపు కలెక్టర్ బిఎస్ లతా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టి పథకాలలో ఒకటి రైతు భరోసా రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో భాగంగా వచ్చిన అర్జీలను విచారణ జరుకుటకు గ్రామంలో వారిగా నియమించబడిన టీం అధికారులతో బుధవారం ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రభుత్వం ఆదేశంలో మేరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా ,అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ, శ్రీ బీ గౌతమ్ రెడ్డి మరియు డి ఆర్ డి ఓ డి పి ఓ డిఎస్ఓ అగ్రీ డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ మరియు ఆర్డీవోలు తాసిల్దార్లు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ పంచాయతీ సెక్రటరీలు అగ్రికల్చర్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగినది

## ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా వేల్పుల స్వామి యాదవ్

రాయికల్ ప్రభాతవార్త:



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా వేల్పుల స్వామి యాదవ్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం.డి అబ్దుల్లా, క్రాంతి కృష్ణ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల12 న జరిగిన నూతన రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక సమావేశంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాల లో పని చేస్తున్న వేల్పుల స్వామి యాదవ్ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షులు గా ఎన్నికైన వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ సంఘ పటిష్ఠతకు కృషి చేస్తానని, 1/2005 ఆక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ గానైనా సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని అన్నారు. సహాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**-విజేతలకు బహుమతులు అందజేత**

ఓదెల ప్రభాతవార్త:



సంక్రాంతి పండగ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని శివాలయం దగ్గర ముంజల మధు అనుశ్రీ బేకరీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ సాంస్కృతికి ప్రతి గగా ముగ్గుల పోటీలను నిర్వహించినారు ఈ ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయానికి నిదర్శనంగా మహిళలు ముగ్గుల పోట్లలో పాల్గొనగా ముగ్గుల పోటీలో 20 మంది పాల్గొనగా సదాశియ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారి, గౌడ సంఘం అధ్యక్షులు నాగపూరి రవి, బోడ కుంటి రామచంద్రం, ఎల్లమ్మ తల్లి ఆలయ చైర్మన్ ఐలి స్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేసినారు ఇందులో ప్రథమ బహుమతి నగదు 1500 తో పాటు ఒక చీర తాటికొండ గౌతమికి, ద్వితీయ బహుమతి 1000 చీర శాతల్ల అక్షర, తృతీయ బహుమతి 500 చీర పంజాల ఆరాధ్య లకు అందజేస్తూ ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహ బహుమతిగా చీరలు అందజేసినారు ఈ సందర్భంగా బేకరీ మధు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు భీష్మ చారి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయానికి ఈ ముగ్గుల పోటీలు తెలుగు పండుగలను గుర్తుంచుకోవటానికి ఎంతో దోహదపడుతుందని ఈ ముగ్గుల పోటీలను బేకరీ మధు నిర్వహించడం పట్ల వారికి ధన్యవాదాలు తెలుపుతూ మహిళలు ప్రజలు ఐకమత్యంగా మన గ్రామాన్ని ఒక ఆదర్శవంత గ్రామంగా తీర్చి దిద్దటానికి అందరి సహకారం అవసరమాలు వారన్నారు ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా మెరుగు భీష్మచారి బోడకుంట రామచంద్రం చెరుకు శంకరయ్య రవీంద్ర చారి లు విజేతలను నిర్ణయించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి మాజీ వార్డ్ సభ్యులు అప్పని తిరుపతి గౌడ సంఘం ఉపాధ్యక్షులు ముంజల మహేందర్ సంగం ప్రధాన కార్యదర్శి చింతల పరశురాం తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధుడు మృతి

ప్రభాతవార్త ఎలిగేడు:



ఇలిగేడు మండల కేంద్రంలోని రాజయ్య దొర పల్లెకు చెందిన శతాధిక వృద్ధుడు హర్షణ పెల్లి నరసింహారావు106 బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు అలుపెరుగని శ్రామికుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగి పోయారు గురువారం రాజయ్య దొర పల్లెలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

**- ఇళ్ల ముందర రంగు రంగులతో రంగవల్లులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల పట్టణం లో పలు వీధులలో సంక్రాంతి పండగను ఉత్సాహం గా జరుపుకున్నారు. ఇళ్ళ ముంగిట రంగురంగులతో రంగవల్లులు. పిండి వంటలు హరిదాసుల కీర్తనలు.. పతంగులు పల్లె అందాల సంక్రాంతిని జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆడ పడచులు ఉదయాన్నే వారి వారి ముంగిట్లో రంగు రంగులతో ముగ్గులు వేసి సంక్రాంతి ని వేడుకగా ఘనంగా జరుపుకున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన భూతగడ్డ ప్రభాకర్ కొడుకు అరవింద్ బత్తుల జలపతి కొడుకు సాయిరాం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట మాజీ సర్పంచ్ అంకం సతీష్ నాయకులు సూర్య ప్రకాష్ రాజగౌడ్ మహేష్ రమేష్ దిలీప్ వినోద్ తిరుపతి ఆంజనేయుల నందయ్యా బక్కన్న రాజ్కుమార్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ప్రధాని నరేంద్ర మోదీ, ఎంపీ అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త:



నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మంగళవారం మెట్టుపల్లి పాత బస్టాండ్ వద్ద స్థానిక రైతులు బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెట్ పల్లి బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ మాట్లాడుతూ భారతీయ రైతులు కోసం జగిత్యాల నుంచి నిజామాబాద్ పాదయాత్ర చేసి, రైతులను జాగృతం చేసి పసుపు రైతుల దశబ్దం కళ కోసం ఉద్యమం చేసిన మొట్టమొదటి వ్యక్తి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ భారతీయ జనతా పార్టీలో చేరిన తరువాత పార్లమెంట్ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట కోసం మోదీ తో మాట్లాడి మోదీ ద్వారా ప్రకటించిన జాతీయ పసుపు బోర్డు ను నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం చాలా సంతోషం గా ఉంది అన్నారు. సంక్రాంతి పండుగ కానుకగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఇచ్చిన మాట నిలపెట్టుకున్న ధర్మపురి అరవింద్ కు మెట్ పల్లి పట్టణ రైతుల పక్షాన బిజెపి నాయకుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు కోరుట్ల నియోజకవర్గంలో మెట్పల్లి మండలంలో నవోదయ స్కూల్ కూడా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అన్ని భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాటను నిలుపుకోవడం లో ముందు ఉంటుంది అన్నారు. పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ ఇల్లెందుల శ్రీనివాస్ చింతల శ్రీకర్ గౌడ్ ముత్యాల వెంకటరెడ్డి తోకల సత్యనారాయణ. కృష్ణమూర్తి మద్దెల లావణ్య. పుల్ల సౌజన్య సోమిరెడ్డి సునీత తప్పెటి రజిని బోడ్ల నాగేష్ పాంపర్తి ఆనంద్ కొయ్యల లక్ష్మణ్ రైతులు కలాలి రాజిరెడ్డి అరిగేలా రాకేష్ సుతారి భూమరెడ్డి జెట్టి రూపేష్ దండెక నరసయ్య మొగిలిపాక రాజయ్య కాదాసు శ్రీనివాస్ బీజేవైఎం నాయకులు రమేష్ యాదవ్ భీమ్నాథ్ విజయ్ శేఖర్ గౌడ్ మాదస్తు సాయిప్రసాద్ బోగ దత్తు గుంటుక హనుమన్లు ఆడెపు రాజేశ్వర్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పసుపు బోర్డు ఏర్పాటు శుభపరిణామం

– పసుపు బోర్డు ఏర్పాటు వెనుకాల ఎమ్మెల్సీ కవిత కృషి

– బిఆర్ఎస్ నేత జె.డి సుమన్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



పసుపు బోర్డు ఏర్పాటు అంశం పై గత 10 ఏండ్లలో నిజామాబాద్ మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృషి ఎంతో ఉందని హైకోర్టు అడ్వకేట్, బిఆర్ఎస్ నాయకులు జె.డి సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు కై కవిత ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేల బృందాన్ని ఢిల్లీ తీసుకెళ్లడం, పసుపు పండించే రాష్ట్రాల సిఎంలతో కేంద్రానికి వినతులు ఇప్పించడం, పార్లమెంట్ లో పలుమార్లు ప్రస్తావించడం, పసుపు బోర్డు ఏర్పాటు అంశాన్ని జాతీయ స్థాయిలో తీసుకెళ్లడం, మద్దతు ధర కోసం హైదరాబాద్ లో పార్క్ హయత్ లో జరిగిన సమావేశంకు రైతులను తీసుకెళ్లి కేంద్రం నుంచి వచ్చిన బృందానికి వివరించడంలో ఆమె కృషి ఎంతో ఉందని అన్నారు. కేంద్రం నిజామాబాద్ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చాలాసార్లు అన్నారని, మొత్తానికి ఇప్పటికి ప్రకటించడం శుభపరిణామం అన్నారు. పసుపుకి మద్దతు ధర లేదని పసుపుకి మద్దతు ధర వచ్చేలాగా ఈ బోర్డు ప్రయత్నం చేయాలన్నారు. ఈ పసుపు బోర్డు ఏర్పాటు చేయడంలో మాత్రం రాజకీయ కోణం ఉందని, బిఆర్ఎస్ పార్టీ ఆడిగితేనో లేక కవిత అడిగితే మేము పసుపు బోర్డు ఇవ్వాలా అనే ఉద్దేశ్యంతోనే ఇన్ని రోజులు ఇవ్వలేదని అన్నారు. కానీ కవిత నిజాయితీగా చేసిన పోరాటం కృషిని గొప్పది అని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటులో జాప్యం అయిన, రాజకీయ కోణం ఉన్న ఇప్పటికైనా ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

## పొత్తూర్ లో సీపీఐ కార్యవర్గ సమావేశం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలములోని పొత్తూర్ గ్రామములో బుధవారం సీపీఐ కార్యవర్గ సమావేశం జరిగింది . జిల్లా కార్యదర్శి గుంటి వేణు అధ్యక్షత న జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ మండలంలో ని పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా పని చేయాలని సూచించారు . అంతేకాకుండా గత పాలకులు మండల ప్రజల బాగోగులు చూసిన పాపాన పోలేదన్నారు . ప్రభుత్వ ఆస్తులను ,భూములను కబ్జా చేయడమే పనిగా కొందరు నాయకులు పని చేశారని ఆరోపించారు .ఏండ్ల తరబడి పెండింగ్ లో పనులకు మోక్షం లేదన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి పని చేయాలని ,ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం పేద వాడికి అందేలా అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ ,తిరుపతి రెడ్డి , భూమిరెడ్డి ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు .

## విజేతలకు బహుమతులు అందజేత

మల్లాపూర్,ప్రభాతవార్త:



పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో గ్రామస్థాయి బ్యాట్మెంటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 24 జట్లు పాల్గొనగా బుధవారం ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించగా గోపిడి రవి ,వీరేంద్ర చారి విజేతలుగా సిరిపూర్ వసంత్ , సాతర్ల రాజమోళి లు రన్నరప్ గా నిలిచారు.వారికి స్థానిక ఎస్సై కే రాజు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ చిప్పరాజు,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ,లీడర్స్ మల్లయ్య , రవీందర్, సత్యం, రాజాం , యూత్ సభ్యులు సిరిపురం వినోద్ , అందే సన్నీ , చిప్ప అంజి , కొండవత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుల కుటుంబాలకు రూ.2 లక్షలు ఆర్థిక సహాయం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పదవ తరగతి బ్యాచ్ కు చెందిన తోటి మిత్రులు మృతి చెందగా.. వారి కుటుంబాలకు ఆత్మకూర్ గ్రామంలో2002 పదవ తరగతి మిత్రులు బుధవారం ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మండలం లోని ఆత్మనగర్ గ్రామానికి చెందిన వేములవాడ రాజు అనారోగ్యంతో బాధపడుతూ ఐటీవల ఆత్మహత్య కు పాల్పడగా,రాపర్తి లింబాద్రి గుండె పోటుతో మృతి చెందడంతో వీరి కుటుంబాలకు రూ.2 లక్షలు ఆర్థిక సహాయం చేసి ,బియ్యాన్ని కూడా అందించారు.తోటి విద్యార్థులు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు.

## వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి లగ్న పట్నం

ప్రభాతవార్త ఎలిగేడు:



ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వామివారికి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు బుధవారం ఒగ్గు పూజారుల మంత్రోచ్ఛరణల మధ్య రంగురంగుల ముగ్గులతో లగ్న పట్నాన్ని వేసి శ్రీ మల్లికార్జున స్వామి కి కేతమ్మ మూడోలమ్మ లకు వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి మొక్కల్ని చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొప్పెర రాజేశ్వర్ రెడ్డి వైస్ చైర్మన్ మామిడి డిల్లేశ్వర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు కోమటిరెడ్డి బుచ్చ హనుమంత రెడ్డి తీపి రెడ్డి మల్లారెడ్డి తీపి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఏలేటి మల్లారెడ్డి చిగుర్ల రాములు లతోపాటు సామ రాజేశ్వర్ రెడ్డి ఏలేటి వెంకట్ రెడ్డి తిరుపతిరెడ్డిలతో పాటు మహిళలు ప్రజలు పాల్గొన్నారు శుక్రవారం శ్రీ మల్లికార్జున స్వామి నాగవెల్లి పట్నానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పాలకవర్గ సభ్యులు తెలిపారు




## కుల సంఘ అభివృద్ధికై ముందుంటాం

మెట్‌పల్లి, అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలో మందకృష్ణ ఆదేశాల మేరకు ఏపూరి సోమన్న నేతృత్వంలో మన జగిత్యాల జిల్లా కళాకారుల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ ఎమ్మార్పీఎస్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు మోర్తాడ్ రాజశేఖర్ మండల అధ్యక్షుడు కుంటాల శ్రీను మరియు మన మెట్పల్లి పట్టణ మాదిగ యువజన సంఘ సభ్యులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఇందులో భాగంగా 1000 గొంతులు లక్ష డప్పులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది మెట్పల్లి పట్టణ మాదిగ సంఘ అధ్యక్షులు వడియాల ఉంలేదుల గంగారాం పాలెపు రాజయ్య, బర్ల రమేష్ సంఘ సభ్యులు బర్ల సాయి బర్ల నర్సయ్య, బర్ల రమేష్, లింగంపల్లి సంజీవ్,పాలెపు షేర్ రాజ్,జిల్లా కార్మిక సంఘ అధ్యక్షులు బర్ల లక్ష్మణ్ అజిత్, బర్ల రాజ్ స్వామి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ బర్ల సురేష్, బొల్లారం అరుణ్,అరవింద్, అరుణ్, వెంకటేష్, నాగరాజు, మహేష్ బద్రి పవన్, హేమంత్, రాకేష్ క్రాంతి, తదితరుల సంఘ సభ్యులందరికీ ఈ ఉద్యమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఉద్యమానికి కళాకారులకు మా యొక్క సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇవ్వడం ఇచ్చారు .

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69 వ జన్మదిన సందర్భంగా బుధవారం మెట్పల్లి పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీఎస్పీ నాయకులు బత్తుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కోసి ఘనంగా నిర్వహించారు బహుజన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల అభ్యున్నతి కోసం పోరాడే ఏకైక భారత మహిళ అని కొనియాడారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, తారి స్వామీ, సాంబయ్య, జాను, గౌతం, రాజు, కనకయ్య, మాధవ్, రాజు, సలీం, తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం

మల్లాపూర్,ప్రభాతవార్త:

మండలం రాఘవ పేట గ్రామానికి చెందిన సుద్దు అమృత సురేందర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మున్నునుకాపు సంఘ నాయకులతో కలిసి బుధవారం ఘనంగా సన్మానించారు. బుధవారం రాఘవ పేటలో అమృత నివాసంలో అమృత సురేందర్ లను కలిసిన పేట భాస్కర్, మున్నునుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి దేశెట్టి రాజరెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నత్తి రాము,ఎదులపురం రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ సుద్దు అమృత సురేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులకు ఎదగాలని అశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- జనవరి 21 నుండి24 గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక
- జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ నాలుగు సంక్షేమ పథకాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రైతు భరోసా కు సంబంధించి అధికారులు వ్యవసాయ యోగ్యమైన భూమా కాదా అని మాత్రమే పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబల కుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములను చెరువులు, కుంటలలో ఉన్న భూములను డి మార్కింగ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి, పరిశ్రమల అధికారి, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు సర్వే నెంబర్ల వారీగా అవ్వది భూములను డి మార్కింగ్ చేయాలని, పట్టణాలకు సమీపంలో పరిశ్రమలకు భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్ టెక్స్టైల్ పార్క్ ఆహార శుద్ధి పరిశ్రమ), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. అర్హులైన ఏ ఒక్కరికి పథకం అందకుండా ఉండవద్దని, అదే సమయంలో అనర్హులకు ఎవరికి ప్రభుత్వ సహాయం ఆందవద్దని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. 202324 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన సిరిసిల్ల జిల్లాలో 9వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు లేదని తేలిందని, మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు కొన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొని జిల్లా ఇంఛార్జి మంత్రి ఆమోదంతో ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని అన్నారు . ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేసే జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ , డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, డి.ఏ.ఓ. అఫ్జలి బేగం, మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తహసిల్దార్లు, వ్యవసాయ ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అభయాంజనేయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని అభయాంజనేయ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. అసోసియేషన్ లోని నిర్వహించిన ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణయితలగా డాక్టర్ శోభారాణి , రమాదేవిలు ముగ్గులను పరిశీలించి ప్రథమ ద్వితీయ తృతీయ నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బొల్లి రామ్మోహన్, చింతకింది శ్యామ్, శ్రీధర్, శేఖర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అందరి సహకారంతో బస్టాండ్ అభివృద్ధి

-సిరిసిల్ల డిఎం ప్రకాష్ రావు
-ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అందరి సహకారంతో బస్టాండ్ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం బస్టాండ్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ కంట్రోలర్ తోడేటి చంద్రయ్య అధ్యక్షతన కాలనీ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు, నగదును ప్రధానం చేశారు. కుల సంఘ అధ్యక్షులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, సంఘ అధ్యక్షులు దోశల ఉపేంద్ర, టేకుమల్ల బాలయ్య, బొంబాయి మల్లేశం, గాదం శంకర్, తోడేటి సుదర్శన్ లతోపాటు పలువురు మహిళలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న డైరెక్టర్‌కు పరామర్శ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అనారోగ్యంతో కరీంనగర్ ప్రతిమ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గంభీరావుపేట మండలం గజ సింగవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొండ్ల సత్తయ్యను మంగళవారం పలువురు నాయకులు పరామర్శించారు. చికిత్స నిమిత్తం తమ వంతు ఆర్థిక సహాయంగా కొమిరిశెట్టి తిరుపతి రూ. 5 వేలు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి రూ. 2 వేలు, ప్యాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి రూ. 2 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ పూజం భూమరాజం పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైశ్య భవన్ లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను తలుచుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకున్నారు. దాదాపు 27 ఏళ్ల తరవాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు విద్యార్తినీ విద్యార్థులు పాల్గొన్నారు .

## ఘనంగా రామలింగేశ్వర స్వామి కల్యాణం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని జంగం రెడ్డిపల్లె గ్రామ శివారులో గల శ్రీ రామలింగేశ్వర ఆలయములో స్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మూడు రోజులుగా సాగే జాతరలో భాగంగా స్వామి వారి కళ్యాణము మంగళవారం వేద పండితులచే ఘనంగా జరిపారు . బుధవారం బండ్ల ప్రదక్షిణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు .ఉత్సవానికి మండల వాసులే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు పోటెత్తారు .కల్యాణ ఉత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయారు . ప్రతి ఏటా సాగే జాతర ఉత్సవానికి భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది . జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ సిబ్బందితో ప్రత్యేక దృష్టి సారించారు . మద్యం సేవించి జాతరలో వాహనాలు నడిపేవారి పై ప్రత్యేక దృష్టి పెట్టారు .

## డాక్టర్ తునికి తిరుపతికి అరుదైన గౌరవం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలానికి చెందిన కవి రచయిత ముస్కాన్ పేట గ్రామ వాసి డాక్టర్ తునికి తిరుపతి కి అరుదైన గౌరవం లభించింది. తెలుగు కీర్తి జాతీయ ప్రతిభ పురస్కారానికి ఎంపికైనారని అంతర్జాతీయ శ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. తునికి తిరుపతి తెలుగు భాష, సంస్కృతి, వైభవం, సాహిత్యం , కలల పరిరక్షణ కోసం నిరంతరంగా సాహిత్య సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల్లో చేస్తున్న కృషికి గాను గౌరవం దక్కింది . శ్రీశ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్ , వరల్డ్ రైటర్స్ ఫోరమ్ వరల్డ్ పోయెట్రీ అకాడమీ ఆధ్వర్యంలో జనవరి 21 తేదీన విజయవాడలో శ్రీ కౌత్ పూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగే కార్యక్రమంలో పురస్కారం అందుకొనున్నారు. ఈ సందర్భంగా సాహితీవేత్త తునికి తిరుపతి మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కు , జాతీయ కన్వీనర్ కొల్లి రమావతికి ,జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మండలాధ్యక్షునికి సన్మానం

చందుర్తి జనవరి 15 ప్రభాతవార్త :



చందుర్తి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన మొకి లే విజేందర్ ను బుధవారం ఎన్గల్ ఆర్యక్షత్రియ అధ్యక్షులు పడమటి మల్లేశం యూత్ అధ్యక్షులు పకిడే మల్లేష్ గ్రామ మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య మాజీ ఉప సర్పంచ్ కూసుంబ జనార్ధన్ ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానించారు, బిజెపి పార్టీలో కార్యకర్తగా చేరి మండల అధ్యక్షునిగా ఎంపిక కావడం గ్రామానికే ఆదర్శమని వారు కొనియాడారు.

# పసుపు బోర్డును ఏర్పాటు చేసిన ఘనత బిజెపిదే

## పసుపు బోర్డుతో రైతులకు అనేక ప్రయోజనాలు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు పండించే రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు రాబోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, తనను గెలిపిస్తే పసుపు బోర్డును ఏర్పాటు చేయిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డ అరవింద్ అనుకున్నది సాధించినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. బోర్డు ఏర్పాటుకు సహకరించిన మంత్రి పీయూష్ గోయల్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఢిల్లీ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని తన కార్యాలయం నుండి వర్చువల్ గా హాజరై ప్రసంగిస్తూ బోర్డు ఏర్పాటు కోసం క్రుషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల ప్రజలకు శుభవార్త అందించిన మహనీయుడు ప్రధాని నరేంద్రమోదీ అని అన్నారు.సహకరించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు, ఈ బోర్డు ఏర్పాటులో కర్త,కర్మ, క్రియగా ఉంటూ మొండిపట్టుతో విజయం సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బోర్డు ఛైర్మన్ గా నియమితులైన పల్లె గంగారెడ్డికి, స్థానిక ఎమ్మెల్యేలకు, పసుపు రైతులకు అభినందనలు తెలియజేశారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన ఈ శుభ ఘడియల్లో పసుపు బోర్డును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో పసుపు బోర్డు కోసం 178మంది పసుపు రైతులు లోక్ సభ ఎన్నికల్లో నామినేషన్లు వేసి పసుపు బోర్డు అంశాన్ని జాతీయస్థాయిలోకి తీసుకెళ్లారన్నారు.బిజెపి ఎంపీగా గెలిచిన తరువాత పసుపు బోర్డును తీసుకురాకపోతే రాజీనామా చేస్తానని ఎంపి ధర్మపురి అరవింద్ రాతపూర్వకంగా హామీ ఇచ్చి అనేక ఇబ్బందులు పడినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఎందుకంటే పసుపు బోర్డు ఏర్పాటువల్ల ఆ ప్రాంత ప్రజలకు అనేక ప్రయోజనాలు కలగబోతున్నయన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు కలగబోతున్నయన్నారు. పసుపు ఉత్పత్తుల ధరను బోర్డు నిర్ణయిస్తుందన్నారు. పసుపు దిగుబడి ఎక్కువైనా గిట్టుబాటు ధర రాదనే బాధే ఉండదన్నారు.పసుపు బోర్డే రైతు ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసి వాటిని ప్రత్యేక స్టోరేజీల్లో ఉంచుతుందని తెలిపారు.బ్రాండింగ్, ప్రమోషన్ స్కీమ్స్, ప్యాక్కింగ్ తోపాటు జాతీయంగా, అంతర్జాతీయ ఎగుమతులను చేసే అవకాశముందన్నారు.ప్రతి ఏటా పసుపు బోర్డుకు కేంద్రం బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారని చెప్పరు.ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రకృతి వైపరీత్యాలవల్ల పంట నష్టపోతే రైతులు నష్టపోకుండా పంట బీమాకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. క్వాలిటీ డిపార్ట్మెంట్ ఏర్పాటు ద్వారా నిరంతరం క్వాలిటీ చెక్, క్వాలిటీ పెంచే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు.అంతిమంగా బోర్డు ఏర్పాటుతో పసుపు పంటను పండిస్తున్న రైతులకు మంచి రోజులు రాబోతున్నాయని తెలియజేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన



**శంకరపట్నం, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా గ్రామ స్థాయి సిబ్బందికి బుధవారం ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి నాగార్జున హాజరై మాట్లాడారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను గ్రామాల్లో 16 నుండి 20 తారీకు వరకు సర్వే నిర్వహించి 21 నుండి 25 తారీకు వరకు స్పెషల్ ఆఫీసుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు.రైతు భరోసా పథకం కింద సాగు భూములకే ఎకరాకు ఏటా రూ.12 వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. సాగుకు యోగ్యం కాని భూములు, రాళ్ల రప్పలు ఉన్న వాటిని, లేఅవుట్లు, వెంచర్లను మినహాయించాలని సూచించారు. గూగుల్ మ్యాప్ ద్వారా సర్వే చేయాలని సూచించారు. పట్టాదారు ఉన్నారా.. లేదా అర్హులను ఎంపిక చేసేందుకు క్లస్టర్ కు ఏఈఓతో పాటు రెవెన్యూ సిబ్బంది ఒకరు ఉండాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల విషయమై.. ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలించి ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏటా రూ.12000 అందించనున్నట్లు వివరించారు. అర్హులు భూమి లేకుండా ఉండి 202324 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి పని చేసి ఉండాలన్నారు.కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించి అర్హుల వివరాలను చదివి వినిపించాలని సూచించారు. 24 , 25 తేదీల్లో గ్రామ సభల్లో ఎంపిక చేసిన వివరాలను జిల్లా అధికారులు పరిశీలిస్తారని చెప్పారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల అధికారులు ఎప్పటికప్పుడు లబ్దిదారులకు నష్టం కలగకుండా మానిటరింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భక్తుల భాస్కర్ ఎంపీ ఓ ప్రభాకర్ గ్రామ కార్యదర్శులు వ్యవసాయ శాఖ ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు నోట్: ఫోటో నెంబర్ 01, గాయాలతో బాదపడుతున్న బాధితురాలు

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

## రాష్ డ్రైవింగ్ చేస్తే లైసెన్స్ రద్దు చేస్తాం :డిటిసి శ్రీకాంత్ చక్రవర్తి





**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీకాంత్ చక్రవర్తి తెలిపారు. కరీంనగర్ ఉప రవాణా శాఖ కమిషనర్ పెద్ది పురుషోత్తం ఆదేశానుసారం 36వ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా తిమ్మాపూర్ ఆర్టీవో ఆడిటోరియంలో బుధవారం వివిధ సేవలు లర్నింగ్ పర్మినెంట్ లైసెన్సుల కోసం కార్యాలయానికి వచ్చిన వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపైన డ్రైవింగ్ చేసేటప్పుడు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. రోడ్డుపై డ్రైవింగ్ చేసే పౌరు లు కుటుంబ సభ్యుల క్షేమాన్ని తలచుకుంటూ వాహనాలను జాగ్రత్తగా నడపాలని లేకుంటే తమ లైసెన్సులను రద్దు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఎంవీఐ రవికుమార్ మాట్లడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి డ్రైవ్ చేయాలని, కారు డ్రైవింగ్ చేసేవారు కూడా సీట్ బెల్ట్ ధరించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. మద్యం సేవించి వాహనాలను అతివేగంగా డ్రైవ్ చేయడం వల్ల అదుపుతప్పి ప్రమాదాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ స్రవంతి, హరిత యాదవ్, లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్ పంపిణీ

**శంకరపట్నం, ప్రభాతవార్త :** మండలంలో కన్నాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో అడితం అనిత జ్యోతి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక చెక్కును గ్రామ,మండల శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో అందించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు తాడికొండ సదానంద చారి మాట్లాడుతూ వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి లక్షలాది రూపాయలు లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడితం కుమారస్వామి,కాల్వ పాపిరెడ్డి మండల యూత్ కార్యదర్శి గండికోట రవి,యూత్ ఉపాధ్యక్షులు గొర్ల ఆంజనేయులు, కాటం సంపత్ రెడ్డి, కాల్వ మహేందర్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డి,వంగల రవీందర్ రెడ్డి,నూనె శ్రీకాంత్,అడితం ఐలయ్య లు పాల్గొన్నారు.

# హార్ట్ స్ట్రోక్‌తో నవాబుపేట మాజీ సర్పంచ్ మృతి

## గడిచిన పది రోజుల కిందట మాజీ ఉపసర్పంచ్ మృతి



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని నవాబుపే ట గ్రామ మాజీ సర్పంచ్ చెప్యాల వేణు తమ వ్యవసాయ పనుల్లో భాగంగా మంగళవారం రోజున ఉదయం సమయంలో పాలు పితకటానికి వెళ్లిన క్రమంలో హఠాత్తుగా హార్ట్ స్ట్రోక్ రావడంతో సమీప రైతులు హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించే లోపే మరొకసారి స్ట్రోక్ రావడంతో చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించినట్లు తెలిసింది. వేణుకు భార్య, ఇద్దరు సంతానం కుమార్తె, కుమారుడు ఉన్నారు. గతంలో వేణు తండ్రి చెప్యాల లస్మయ్య కూడా గ్రామ సర్పంచ్‌గా పనిచేసి హార్ట్ స్ట్రోక్‌తో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మంకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కూతురు శ్రీవతిరెడ్డిలు కూడా స్వల్ప కాలంలో వేర్వేరు తేదీల్లో హార్ట్ స్ట్రోక్‌తో మరణించడం గ్రామస్తులను దిగ్భ్రాంతిలో పడేసింది. వేణు కుటుంబాన్ని సీపీఐ పార్టీ నాయకులు ఓదార్చి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. గ్రామంలో హార్ట్‌స్ట్రోక్‌తో మాజీ ప్రజాప్రతినిధుల మరణాలు పెరుగుతుండటం పట్ల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

# అలరించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :**చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం రోజున కరీంనగర్ ఇండియన్ ఫార్మసీ వారి ఆధ్వర్యంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కయ్యం తిరుపతి, మిత్రబృందం సహాయ సహకారాలతో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. క్రీడాప్రాంగణం ఆవరణంలో ముగ్గులు వేయుటకు అనువైన స్థలాన్ని శుభ్రపరిచి చక్కటి అందమైన రంగు రంగుల ముగ్గులు వేయటానికి వేదికను ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపుగా 50కు పైగా రక రకాలైన ముగ్గులను వేసి పండుగ ఆనందాలను పంచుకున్నారు. ప్రతిభ కనబరిచిన అద్భుతమైన ముగ్గులను మహిళా న్యాయనిర్ణేతలు గుర్తించి, గెలుపొందిన ప్రథమ బండి సంధ్య, ద్వితీయ మర్రి రజిత, తృతీయ దొబ్బల భవానీలకు నిర్వాహకులు బహుమతులు అందజేసినట్లు కయ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫార్మసీ నిర్వాహకులు నారాయణ, ప్రవీణ్, రాములతో బాటు ముగ్గుల పోటీలు, ఫన్నీ గేమ్‌లకు ఆర్గనైజర్లుగా వ్యవహరించిన ఈశ్వర్, చంద్రశేఖర్, శ్రీకాంత్, సంపత్, కైలాసం, మహేష్, సతీష్, సంతోష్, సాయి, సాంబయ్య, బ్రహ్మచారి, శ్రీధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లా ఉన్నత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ధి పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. ఆర్ఐ, ఏఈఒ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తించాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు. గురువారం నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల20లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 21 నుండి గ్రామ సభల /మున్సిపల్ వార్డ్ లలో సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమి లేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు. క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. టెలికాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్,ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్, మున్సిపల్ రెవిన్యూ అధికారులు, ఎంపీ డిఓలు,తదితరులు పాల్గొన్నారు

# కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**అధికారం కోల్పోయినా అహంకారం తగ్గడం లేదు**

**మీడియాలో హైలెట్ కోసం ఓవరాక్షన్**

**కాంగ్రెస్ నాయకుడు రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:సభ్యత సంస్కారం మరిచి తోటి ఎమ్మెల్యే పైనే అధికారిక సమావేశంలో దూషణలకు దిగి భౌతికంగా దాడి చేసిన కాంట్రవర్సీ కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు విజ్ఞప్తి చేశారు. రోజురోజుకు శృతి మించుతున్న ఆగడాలను అరికట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సమాధానం ఇవ్వాలని సవాల్ విసిరారు.వాళ్ళు వెనుక ఉండి భౌతిక దాడులు చేయాలని ఉసిగొల్పుతున్నారా అని ప్రశ్నించారు. రౌడీయిజాన్ని గుండాయిజాన్ని బీఆర్ఎస్ పెంచి పోషిస్తున్నదాని మండిపడ్డారు. గత పదేళ్ల కాలంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఇలా దిగజారుడు రాజకీయాలు చేయలేదన్నారు. బుధవారం వెలిచాల రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ కలెక్టరేట్లో ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్న అధికారిక సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై కౌశిక్ రెడ్డి దూషణలకు దిగి దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై ప్రశ్నించే హక్కు ఉంటుందని, వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దాడి చేసి కౌశిక్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారని మండిపడ్డారు. అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదని, కౌశిక్ రెడ్డి వ్యవహారంపై హుజూరాబాద్ ప్రజలే ఛీకొడుతున్నారని అన్నారు. ఆయన చర్యల వల్ల హుజూరాబాద్ ప్రజలే బాధపడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఏదో ఒకటి వివాదాస్పదం చేయడం, తర్వాత మీడియాలో హైలెట్ కోసం ఓవరాక్షన్ చేయడం అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ఇలా అనేకసార్లు ఇదే విధంగా వ్యవహరించారని, మంత్రులు, కలెక్టర్లు అధికారులు అంటే లెక్క లేకుండా పోయిందని, నోటి దురుసు తనం ఎక్కువైందని మండిపడ్డారు. పోలీసులు అరెస్టు చేస్తే మాత్రం బిఆర్ఎస్ నేతలు పెడ బొబ్బలు పెడుతున్నారని, కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరును మాత్రం ఎందుకు ఖండించడం లేదని, అసలు బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పైన చేయి చేసిన వ్యక్తిని అరెస్టు చేస్తే మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు, కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై ఎందుకు మందలించలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుతో బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయనను, ఇక పార్టీలో ఉంచుకుంటే పార్టీ పరువు మొత్తం గంగలో కలుస్తుందని సూచించారు. కౌశిక్ రెడ్డి వ్యవహారంపై కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్ సమాధానం ఇవ్వాలన్నారు. అధిష్టానం వెంటనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజేందర్ రావు డిమాండ్ చేశారు.

# కేంద్ర రాష్ట్ర మంత్రుల పర్యటన సభ స్థలం పరిశీల



కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:ఈ నెల 24 వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా బుధవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి హౌజింగ్ బోర్డు లో పర్యటించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల అనంతరం నిర్వహించబోయే సభ కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం సభ ఏర్పాట్ల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ స్మా సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు కావల్సిన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించామని తెలిపారు. స్మార్ట్ సిటీ లో అభివృద్ధి చేసిన "మల్టిపర్పస్ పార్క్" అంబేద్కర్ స్టేడియంలోని " స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ " ప్రభుత్వ పాఠశాలల్లో " ఈ క్లాస్ రూమ్స్", "పాఠశాలల ఆధునీకరణ " హౌజింగ్ బోర్డు రిజర్వాయర్ పరిధిలో ప్రయోగాత్మకంగా పూర్తి చేసిన "24/7 వాటర్ సప్లై" ప్రాజెక్టులను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్ట, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక శాసనసభ్యుడు గంగుల కమలాకర్ లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి 24 వ తేదీన సంబంధిత ప్రాజెక్టులను లాంచనంగా ప్రారంభోత్సవాలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల తదనంతరం హౌజింగ్ బోర్డులో అధికారికంగా ప్రజలతో సభను ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రుల సభాకు సంబంధించి కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హౌజింగ్ బోర్డులో స్థల పరిశీలన చేశామని తెలిపారు. అనువైన స్థలం ఎంపిక చేశామని... సభ ఏర్పాట్లకు సంబంధించిన పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.వాటికి సంబంధించిన ఏర్పాట్ల పనులు కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఆకుల పద్మ ప్రకాష్, డీఈ ఓం ప్రకాష్, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వేపై అధికారులకు దిశా నిర్దేశం

**కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్**



**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను పరిగణలోకి తీస్కొని కొత్త రేషన్ కార్డుల కోసం ఫీల్డ్ లెవల్ లో ఎంక్వైరీ చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి లో బుధవారం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సమీక్ష నిర్వహించారు.అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలతో దిశ నిర్దేశం చేశారు. రేషన్ కార్డుల సర్వే పై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం ఇచ్చిన డేటాకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల ఎంక్వైరీ సర్వే ను గురువారం నుండి ప్రారంభం చేయాలన్నారు. ఉదయం 9 గంటలకే డేటాలో పొందుపరిచిన వివరాల ప్రకారం ఇంటింటికి వెళ్లి ఫీల్డ్ లెవల్ లో ఎంక్వైరీ చెయ్యాలని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఆధారంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులను గుర్తించాలన్నారు. సంవత్సర ఆదాయం 2 లక్షల లోపు ఉండే వారిని మాత్రమే అర్హులుగా గుర్తించి,అంతకంటే ఎక్కువ ఆదాయం ఉంటే అనర్హుల జాబితాలో గుర్తించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం, కారు, స్థిరస్తులు అధికంగా ఉండటం వంటి అంశాలను ప్రధానంగా పరిగణలోకి తీస్కోవాలన్నారు.అలాంటి వారిని అనర్హులుగా గుర్తించాలన్నారు. ఫీల్డ్ లెవల్ లో ఇంటి కుటుంబం ఆర్థిక పరిస్థితిని పూర్తి స్థాయిలో గమనించాలని,తెలియక పోతే ఇతరులను వారి పరిస్థితి అడిగి తెలుసుకొని ఎంక్వైరీ చేయాలన్నారు. ఒక్క అర్హునికి కార్డు తప్పిపోకుండ తగిన జాగ్రత్తలు తీస్కొని సర్వే వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వార్డు లెవల్ లో వార్డు సమావేశాలు జరుగుతాయి,కొత్త రేషన్ కార్డుల కు వారు అర్హులా అనర్హులా అనేది ఆ సమావేశంలో డిసైడ్ చేస్తారని అన్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పెండింగ్ దరఖాస్తులను కూడ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎవరి లాగిన్ లో ఒక్క పెండెన్సీ లేకుండ చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, సివిల్ సప్లై అధికారి నర్సింగా రావు, వార్డు ఆఫీసర్లు, మెప్మా సీయోను, పారిశుధ్యం ఎస్సైలు, జవానులు, బిల్ కలెక్టర్లు, పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ సెక్రటరీని కలిసిన వైస్ ఛాన్సలర్

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి చేయూతనివ్వాలని ఎడ్యుకేషన్ సెక్రటరీ డా.యోగిత రాణి కోరినట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ తెలిపారు.బుధవారం హైదారాబాద్ సచివాలయంలోని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు వైస్ ఛాన్సలర్ వివరించారు. అనంతరం యూనివర్సిటీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు వెల్లడించారు.యూనివర్సిటీ అభివృద్ధికి కావాల్సి నఅన్ని విషయాలపై సమగ్ర నివేదిక అందించినట్లు తెలిపారు.



## సంక్షేమ పథకాల అమలు పై అధికారులకు శిక్షణా కార్యక్రమం

### -- పేదలకు అందేలా సమన్వయంగా పని చేయాలి

### -- అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త:

మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అధ్యక్షతన బుధవారం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నటువంటి నాలుగు సంక్షేమ పథకాల పై మండల, గ్రామస్థాయి సిబ్బందికి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. కమలాపూర్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, మార్గదర్శకాలపై అవగాహన కల్పించుటకు ప్రత్యేక సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి 26న ప్రారంభించనున్న పథకాలను, ప్రజలకు ప్రభుత్వానికి సమన్వయంగా పనిచేస్తూ విజయవంతం చేయడానికి, పేద ప్రజలకు చేరే విధంగా అధికారులందరూ సామరస్యంగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా ఏడి రవీందర్ సింగ్, మండల తహశీల్దార్ ఏం. సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ఆర్ఐ లు, ఎఈఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, మండల సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా దివంగత మాజీ మంత్రి ఎంఎస్ఆర్ జయంతి వేడుకలు...

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి, ఆర్టీసీ చైర్మన్ మాజీ పిసిసి అధ్యక్షుడు దివంగత ఎం. సత్యనారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఎమ్మెస్సార్ ప్రియ శిష్యుడు జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివంగత తుమ్మేటి సమ్మిరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుమ్మేటి సమ్మిరెడ్డి విద్యార్థి దశ నుంచి ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్, పిసిసి మీడియా సెల్ కన్వీనర్ గా, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవులు అధిరోహించి ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకంగా సమ్మిరెడ్డి నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామారావు, జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, దిడ్డి రామ్, రావికంటి రాజు, కుతాడి రాజయ్య, డైరెక్టర్ సూర్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి. సలీం, పాతకాల అనిల్, లింగంపల్లి లింగారావు, పాపిరెడ్డి, కాగితం శీను, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బుడిగె శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజ్, ఎండి. సజ్జు, మహిళా నాయకులు పిడుగు భాగ్య, తోట స్వప్న పాల్గొన్నారు.




## మడిపల్లిలో అలరించిన ముగ్గుల పోటీలు...

### -- ఆకట్టుకున్న ముగ్గుల ప్రదర్శన, గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం...

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా హైకాన్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఆద్యంతం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మాజీ ఎంపిపిలు నేరెళ్ల రాజమల్లు గౌడ్, గంగారపు లత శ్యామ్, మాజీ ఉప సర్పంచులు కాయిత లింగారెడ్డి, పోషిని సత్యనారాయణ, బొనగాని యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ఆవశ్యకతను మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రజలకు అర్థమయ్యేలా రంగు రంగుల హరివిల్లుల్లో ముగ్గులను తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న అంబాల శిరీష ప్రథమ బహుమతి, గంగారపు సాయిప్రియ ద్వితీయ బహుమతి, గంగారపు అనూష తృతీయ బహుమతులు గెలుపొందగా వారికి ముఖ్యఅతిథులు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలలో మొత్తం 44 మంది మహిళలు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హైకాన్ యూత్ సభ్యులు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు గంగారపు ప్రదీప్, మమత, గజ్జల లక్ష్మి, గణపాక లక్ష్మి శోభ, అంబాల సతీష్, అంబాల సాయిలు, గంగారపు తిరుపతి, కోడెపాక అరవింద్ లకు నిర్వాహకులు గంగారపు నాగరాజు, సాయిరాం, విక్రమ్, రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లు నేరెళ్ల రాజమల్లు గౌడ్, గంగారపు లతా శ్యామ్, ఉప సర్పంచులు కాయిత లింగారెడ్డి, పోషిని సత్యనారాయణ, బొనగాని యాదగిరి, ముగ్గుల పోటీ నిర్వాహకులు, మహిళలు, కాలనీవాసులు, హైకాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ లో అలరించిన ముగ్గుల పోటీలు

### -- ఆరు గ్యారంటీల పై అద్భుత ముగ్గులు

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఆద్యంతం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తవుటం ఝాన్సీ రవీందర్ తో పాటు, మార్కెట్ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా రంగుల హరివిల్లులో తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి బహుమతులను ప్రణవ్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయని, ఆరు గ్యారంటీలను అమలుచేశామని అలాగే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. అద్భుతంగా ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బైరి వైష్ణవి, రెండవ బహుమతి చేనుమల్ల నవ్య శ్రీ, మూడవ బహుమతి ప్రత్యూషా లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముగ్గుల పోటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



హుజూరాబాద వార్త

## కమలాపూర్ లో 1.78 లక్షల విలువైన పిడిఎస్ బియ్యం స్వాధీనం

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమంగా డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కమలాపూర్ పోలీసులతో కలిసి టాస్క్‌ఫోర్స్ కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్‌పై దాడి చేసి భారీ స్థాయిలో అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు భారీ ఆణిచివేతలో స్వాధీనం చేసుకున్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్‌లో సీజ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రూ. 1,78,750 విలువైన 71.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని, పౌరసరఫరాల శాఖ ముద్రించిన 143 ఖాళీ గన్నీ బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. మంద శ్రీనివాస్ అనే వ్యక్తి మండలంలోని పలు గ్రామాల నుంచి పిడిఎస్ బియ్యాన్ని సేకరించి ఫంక్షన్ హాల్‌లో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం, ఖాళీ గోనె సంచులను నిందితులతో పాటు తదుపరి చర్యల నిమిత్తం కమలాపూర్ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ టాస్క్‌ఫోర్స్ ఏ. మధుసూదన్, ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ తెలిపారు.









# కొత్త ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష**

**. గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా శ్రీకారం చుట్టనున్న 4 ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీ చర్యలతో విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఎన్‌టిపిసిలో మిలీనియం ఆడిటోరియంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై రామగుండం నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో



ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. పరిశీలనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకొని, గ్రామాలు, వార్డుల వారీగా అర్హులను ఎంపిక చేసుకోవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపిడిఓలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దారు పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్, రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్ధిదారులను తొలగించాలని సూచించారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు, నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపా యలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 202324 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్‌గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ఈ నెల 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఆలయ అభివృద్ధికి 50 వేల విరాళం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండలంలోని గంగారం గ్రామంలోఉన్నశ్రీ గరుడ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన ఈర్ల భాగ్య సమ్మయ్య కుమారుడు ఈర్ల రాజ్ కుమార్ తన మొదటి వేతనం 50 వేల 670 రూపాయల విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వాసాలమర్రి సత్యనారాయణ శర్మ, పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు ఈర్ల ఓదెలు, కమిటీ సభ్యులు వీరగోని రమేష్ గౌడ్, ఇట్ల సంపత్, దామ రవి, మల్లేష్, శంకర్, తదితరులు ఉన్నారు.

## హిందూ వాహిని ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త :**



ఎన్‌టిపిసి అన్నపూర్ణ కాలనీలో హిందు వాహిని, మేడి తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ1 సేవా సమితి ప్రధాన కార్యదర్శి కెవి.శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు రంగు రంగులతో ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు సింగరేణి ఆర్జీ1 సేవా సమితి ప్రధాన కార్యదర్శి కెవి.శిరీష బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల మేడి తిరుపతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మన సంస్కృతి అద్దం పట్టేలా మహిళలు ముగ్గులు వేయడం బాగుందన్నారు. కళకళలాడే ముంగిట రంగవల్లులు.. బసవన్నల ఆటపాటలు మనకే స్వంతమయిన ఆచారాలు పండగ సంతోషాన్ని పంచాలని, ప్రతి కుటుంబంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి జాయింట్ సెక్రటరీ బీనా సింగ్‌తోపాటు ఇందారం సునీత, కొంక అన్నపూర్ణ, హిందు వాహిని బాధ్యులు సంతోష్ రెడ్డి, సతీష్, శ్రీకాంత్, సాయి, శివ, నరేష్, చిరంజీవి, వెంకటేష్ తదితరులున్నారు.

## ఆలరించిన కైట్ ఫెస్టివల్ పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



మకర సంక్రాంతి పురస్కరించుకొని ఖని కల్చరల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పిజి కాలేజీ గ్రౌండ్ వేదికగా మంగళవారం నిర్వహించిన కైట్ ఫెస్టివల్ అందరినీ ఆలరించింది. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని ముందుగా భోగి మంటలను వెలిగించారు. అనంతరం కైట్ ఫెస్టివల్‌లో పాల్గొని పతంగిని ఎగరవేశారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు, మేధావులు, సింగరేణి కార్మికులు, వ్యాపార వేత్తలు, యువకులు, విద్యార్థులు, సంబంధ వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, ఖని కల్చరల్ క్లబ్ నిర్వహణ కమిటీ జంగపల్లి నినిత్, కల్వల రంజిత్, కుక్కల సాయికృష్ణ, మెట్టు వినేష్, బోటుక మహేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి బొమ్మల కొలువు

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని బొమ్మల కొలువును నిర్వహించి చిన్నారులకు ఆశీర్వచనాలు పెద్దలకు సౌభాగ్య వాయిదాలు అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సాధవేని సుజాత మాజీ కౌన్సిలర్ సాధవేని శ్రీనివాస్ దంపతులు, సాధవేనీ వినయ్ నిశాంక దంపతులు నిర్వహించిన ఈ బొమ్మలకొలను పెద్ద ఎత్తున చిన్నారులు పెద్దలు పాల్గొని మంగళ గౌరి వ్రతాన్ని ఆచరించారు. చిన్నారులంతా కలిసి భోగి రోజున బొమ్మల కొలువును ఏర్పాటు చేసి ఆవేదికపై పలు దేవత దేవి విగ్రహాలు బొమ్మలతో పాటు ఇతర అలంకరణ వస్తువులను కూడా ఏర్పాటు చేసి అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులపాటు ఈ బొమ్మల కొలువును అంగరంగ వైభవంగా నిర్వహించి గోదాదేవి భజనలు శ్రీరంగం పాటలు పాడి భక్తి ఆధ్యాత్మిక వాతావరణాన్ని భావాన్ని నెలకొల్పారు. ఈ బొమ్మల కొలువులు తిలకిచ్చిన వారందరికీ చిన్న చిన్న బహుమతులతో పాటు పసుపు, కుంకుమల తో ముత్తయిదువ వస్తువులను మహిళలకు కానుకలుగా అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసాల తేజస్విని నరేష్ హరీష్ మహేష్ సాధుల సుగుణాకర్ సునీత దంపతులు శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకగా కల సాకారం కాబోతుంది

- **రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**
- **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



తాను పాద యాత్ర చేసిన కల ఈ సంక్రాంతి కానుకగా సాకారం కాబోతోందని, సుమారుగా 15వేల ఆయకట్టు సాగుకు అతి త్వరలో నీరు అందించడానికి సిద్ధంగా బండల వాగు ప్రాజెక్టు ఉన్నదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ కుక్కలగూడూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలీ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బండి ర్యాలీని ప్రారంభించి స్వయంగా ఎడ్ల బండిని నడిపారు. అదేవిధంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంభించారు. గంగిరెద్దుల ఆటలను తిలకించారు. యువకులతో కలిసి పతంగి ఎగురవేశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజక వర్గ ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలు మూడు పంటలు సాగు చేయాలని ఆకాంక్షించారు. ఇప్పటికే గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా రైతులకు 2లక్షల వరకు రుణ మాఫీ చేయడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఐటి మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో రామగుండం నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పసుపు రైతు జీవితాల్లో వెలుగు నింపిన కేంద్ర ప్రభుత్వం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటుచేసిన సందర్భంగా మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషనపల్లి గ్రామంలో మంగళవారం బిజెపి పార్టీ నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పసుపు రైతుల జీవితాల్లో వెలుగు నింపాయని ఎన్నో ఏళ్ల తరబడి బోర్డు కోసం రైతులు పడిగాపు కాసి ఎట్టకేలకు బోర్డు సాధించగలిగామని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షుడు కూస రాజు ముస్కు సంపత్ రెడ్డి ముస్కు శివరామకృష్ణ తదితరులు ఉన్నారు



# భూపాలపట్నంలో స్నేహపూర్వక క్రికెట్ పోటీలు

**12 సంవత్సరాలుగా పోటీలను నిర్వహిస్తున్న మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్**

**..ప్రత్యేక సంక్రాంతికి క్రీడా పోటీలు**

చొప్పదండి ప్రభాతవామ్తండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో స్నేహ పూర్వక క్రికెట్ టోర్నమెంట్ను గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు ఉద్యోగ జీవితంలో నిరంతరం పోరాటం చేస్తున్న వారు సంక్రాంతి పండుగకు గ్రామాలకు చేరుకోవడంతో వారిలో ఆనందాన్ని సంతోషాన్ని నింపాలని ఆలోచనతో వారందరికీ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్లు క్రికెట్ పోటీలను గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా భూపాలపట్నంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలలో నిర్వహించారు. భూపాలపట్నం లో మాజీ వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్ ఆధ్వర్యంలో లో బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ సారి సీనియర్స్ కి జూనియర్స్ కి రెండు వేరు వేరు టోర్నమెంట్ లు నిర్వహించారు.. సీనియర్స్ 7 టీమ్ లు జూనియర్స్ 5 టీమ్ లు పాల్గొనగా సీనియర్స్ లో గొల్లపల్లి టీమ్ విజేతలు గా ఆదర్శ్ టీమ్ రన్నర్ గా నిలిచారు...



జూనియర్స్ లో స్టార్ 2 టీమ్ విజేతలు గా గొల్లపల్లి టీమ్ రన్నర్ గా నిలిచారు.. విజేతలకు 5000 నగదు ట్రోఫి రన్నర్స్ కి 3000 ట్రోఫి మాజీ వైస్ ఎంపీపీ విజయలక్ష్మి చందు గౌడ్ స్పాన్సర్ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విజయలక్ష్మి చందు గౌడ్ మాజీ సర్పంచ్ లు తోడేటి దావీద్ మునిగాల సుధాకర్ మాజీ ఉపసర్పంచ్ కిట్టుగౌడ్ మాజీ అంబేద్కర్ సంగం అధ్యక్షులు లింగాల ప్రశాంత్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గణవేణి మల్లేష్.. పాకాల నారాయణ.. గొల్లపల్లి నరేష్. రంజిత్ నరేష్ శ్రీను..ప్రశాంత్ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

రామడుగు ప్రభాతవార్త



మండల పరిధిలోని కొక్కెరకుంట గ్రామం నుండి గంగాధర వరకు ప్యాచ్ వర్క్ రోడ్డు పనులు ప్రారంభంగా కాగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పనులు నాణ్యతగా జరగాలని వాటిని పర్యవేక్షించాలని పలువురు నాయకులకు సూచించడంతో కాంగ్రెస్ నాయకులు పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేశారు ఈ మేరకురామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీజవ్వాజి హరీష్ మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా చేయాలని సూచించారు అదేవిధంగా కొక్కెరకుంట నుండి షానగర్ వరకు డబులు రోడ్డు కి 33 కోట్లు ఎస్టిమేట్ వేపించి ప్రభుత్వా నికి పంపించారు తొందరులో సాంక్షన్ చేయించి పనులు ప్రారంభించి ప్రజల కష్టాలు తీరుస్తాను అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొక్కెర కుంట,గోలిరామయ్య పల్లె,మోతే, షానగర్, గ్రామాల ప్రజలు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు దేశ రాజపల్లె మాజీ సర్పంచ్ కోల రమేష్ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బొమ్మర వేణి తిరుపతి ముదిరాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పవన్ గ్రామశాఖఅధ్యక్షుడు లక్ష్మీ రాజ్యం మేకల విజేందర్ వినయ్ గ్రామ ప్రజలు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి..

**జిల్లా వైద్యాధికారి వెంకటరమణ**



**చొప్పదండి ప్రభాత వార్త** సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత ఆసుపత్రిని ఆయన సందర్శించి మాట్లాడారు చొప్పదండి ఆసుపత్రిలో ప్రసవాలను చేస్తున్నారని మండల వాసులు దీనిని వినియోగించుకోవాలని సూచించారు ప్రైవేట్ ఆస్పత్రుల కు పోయి ఆర్థిక ఇబ్బందులకు గురికా వద్దని అన్నారు అనుభవమైన ప్రభుత్వ వైద్యులు చొప్పదండి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆసుపత్రిని పరిశీలించారు ఆపరేషన్ థియేటర్ ను ఇతర సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు సహజ ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని వైద్యులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన డాక్టర్ డిపిఓ టి స్వామి ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# అయ్యప్ప ఆలయంలో మకర సంక్రాంతి సందర్బంగా పడిపూజ,జ్యోతి దర్శనం

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణంలోని అయ్య ప్ప ఆలయంలో మకర సంక్రాంతి మకరజ్యోతి సందర్భంగా ఆల యంలో ఆలయ ట్రస్ట్, అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో కేరళలోని అయ్యప్ప ఆలయం లో జరిగిన మకరజ్యోతి దర్శనం 6గం 45 ని"ఖి జరిగిన జ్యోతి దర్శన అనంతరం స్థానిక ఆలయంలో స్వామివారికి అయ్యప్పస్వాము లచే పద్దెనిమిది మెట్ల పూజ నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు తదుపరి భక్తులకు అల్పాహారంను అంద చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీబండపెల్లి లక్ష్మీపతి శర్మ త్రీపాటి ఆలయ ట్రస్ట్ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపిన వైద్యులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పై గత ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ లో చేసిన అనుచిత వ్యాఖ్యలు అనుచిత ప్రవర్తన ఘటనపట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఖండించింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను బుధవారం అసోసియేషన్ జగిత్యాల శాఖ కార్యవర్గ సభ్యులు, వైద్యబృందం దరూర్ క్యాంపులోని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..ప్రజలు మెచ్చుకునే నాయకుడు, వైద్యుడు డా. సంజయ్ కుమార్ పట్ల తోటి శాసనసభ్యుడు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యంలో సరి అయ్యింది కాదన్నారు.ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. డాక్టర్ జి హేమంత్, డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్ జి శ్రీలత, డాక్టర్ రజిత, డాక్టర్ సుధీర్ కోటగిరి, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చింతా రమేష్, డాక్టర్ రాంబాబు తదితరులు ఉన్నారు

# గురుకులాల్లో ప్రవేశాల కొరకై పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎస్సీ ఎస్టీ బీసీ సాధారణ గురుకులాల్లో 202526 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని,విద్యార్థుల కు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు.జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పజెప్పారని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి,,దుమల రాజ్ కుమార్ ,సొల్లుసురేందర్ ,శేఖర్ గౌడ్,రమణ రావు,గుమ్ముల అంజయ్య,కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్,పుల్ల మల్లయ్య ,కొలగానీసత్యం,రవి,వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసినా బీజేపీ నాయకులు

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలం కేంద్రం లోని గట్టుబుత్కూరు, తాడిజెర్రి మీదుగా గర్షకుర్తి గ్రామానికి వచ్చే రోడ్డు గుంతలు గా మరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని .ఈ సమస్య ను దూలం కళ్యాణ్ కు చెప్పగానే. ..కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కు విషయం తెలుపగా ప్రజలకు ఇబ్బంది అవుతుంది అంటే సమస్య కచ్చితంగా పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీపతి చంద్రశేఖర్. శక్తి కేంద్రం ఇన్చార్జులు ఆంజనేయులు దాసరి.సర్వు శ్రీనివాస్. మహేష్ జాతరగొండ. బూత్ అధ్యక్షులు కత్తి లక్ష్మణ్, శ్రీశైలం, రాపాల సుభాష్,గుండ రాజు. సిరిమల్లె వెంకటేష్,పడితపల్లి రాజు,రేగుల భార్గవ్ పాల్గొన్నారు

## తప్పిపోయిన మహిళను తక్షణమే పట్టుకున్న చొప్పదండి పోలీసులు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికిచెందిన ఒక మహిళ ఇంట్లో కలహాలతో వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించి చొప్పదండి పోలీసులు సాంకేతికతను వినియోగించి కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే మహిళను పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు ఈ మేరకు వివరాల్లోకి వెళితే చొప్పదండి పట్టణానికి చెందినతాళ్లపల్లి లాలమ్మ , కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. నేపథ్యంలో లాల్లమ్మ అక్క కొడుకు ఉప్పుల శ్రీనివాస్ ఈనెల 14న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష గ ఆదేశానుసారం సిబ్బంది మహిళను వెతకడానికి బృందాలుగా ఏర్పాటయి సాంకేతికతను ఉపయోగించి 20 నిమిషాలలో తాళ్లపల్లి లాలమ్మ ఆచూకీ దొరకబట్టి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఆచూకీ కోసం తిరిగిన పోలీసు కానిస్టేబుళ్లు రాజు నాయక్, ఖలీఫా టెక్నికల్ టీం ప్రదీప్ లను ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు.

# వైభవంగా వీరభద్ర రథోత్సవం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: మాజీ ప్రధాని భారతరత్న, స్వర్గీయ పివి నర్సింహారావు స్వస్థలం వంగర గ్రామంలో వీరభద్ర రథోత్సవం యాదువల డోలు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, హిరజన డప్పులు, మహిళల కొలాటాల మధ్య అత్యంత వైభవంగా సంక్రాంతి పర్వదినం నిర్వహించారు. కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బండ్లు తిరిగే రోజున వంగర గ్రామం నుండి పివి కుటుంబీకులు ఈ రథోత్సవాన్ని వంద సంవత్సరాల కాలంగా నిర్వహిస్తున్నారు. ఈ రథం కొత్తకొండ చేరుకుని దేవాలయ పరిక్రమణ అనంతరం స్వామి వారికి బియ్యం, గుమ్మడికాయలను దేవాలయానికి కానుకలుగా అందజేస్తారు. పివి వంశీస్తుల తరుపున పివి ప్రభాకర్ నెత్తిన గుమ్మడికాయ పెట్టుకుని సాంప్రదాయ రీతిలో రథానికి అందించారు. పివి మనోహర్ ఇంటి వద్ద ఆయన కుమారుడు శరత్ వీరభద్రునికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పివి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఈ రథోత్సవానికి అపూర్వ చరిత్ర ఉందని, తమ కుటుంబానికి కొత్తకొండ వీరభద్రుడు ఇలవేల్పని, తమ తండ్రిని దత్తత తీసుకున్న రంగారావు నాయనమ్మ సంతాన ప్రాప్తి కొరకు గ్రామస్థుల యోగక్షేమాల కొరకు కొత్తకొండ వీరభద్రునికి సంక్రాంతి వేల పూర్తిగా కలపతో తయారు చేసిన రథాన్ని తయారు చేసి కొత్తకొండకు చేరుకునే విధంగా స్వామివారిని మొక్కుకోవడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు ఈ రథోత్సవం క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నామని, దీనికి వంద సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. సాంప్రదాయం కొనసాగించే రీతిలో క్రమం తప్పకుండా తన సౌజన్యంతో విజయవంతం చేస్తున్నానని, అంతకుముందు సోదరుడు పివి రాజేశ్వర్‌రావు ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్ర వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. .ఈ కార్యక్రమ సమన్వయ కర్త మదన్‌మోహన్ మాట్లాడుతూ వంగర గ్రామంలో రథం గతంలో మూడంతస్తులుగా ఉండేదని, విద్యుత్ తీగల కారణంగా ఒకే అంతస్తుకు కుదించామని, దీనికి కావల్సిన చక్రాలు కొల్ల మల్లారెడ్డి వంశీయులు, రథాన్ని లాగేందుకు కాడెద్దులను రైతులు సమకూర్చుతారని తెలిపారు. వంగరలో జరిగే ఈ వేడుకల్లో క్రమం తప్పకుండా పాల్గొంటున్నట్లు వివరించారు. గ్రామస్తుల సహకారంతో ఈ వేడుక విజయవంతంగా జరిగినట్లు తెలిపారు. అనంతరం ఈ వేడుకల్లో భాగస్వామ్యులైన పలువురిని పివి ప్రభాకర్‌రావు, పివి శరత్‌బాబు, మదన్‌మోహన్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, శ్రీరామోజు మొండయ్య, ఒల్లా రమేష్, సతీష్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, సతీష్, ప్రభు, సుమన్, గోపాల్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# వెయ్యి గొంతులు... లక్ష డప్పుల మహా ప్రదర్శనను జయప్రదం చేయండి

**- ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ**

**- ఎంఆర్‌పిఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక**

కొనరావుపేట, ప్రభాతవార్త. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎంఆర్‌పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నిర్వహించనున్న వెయ్యి గొంతులు... లక్ష డప్పుల మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ పిలుపునిచ్చారు. ఎంఆర్‌పిఎస్ నిర్మాణ కమిటీలలో భాగంగా జిల్లా కన్వీనర్ బిక్షపతి ఆధ్వర్యంలో కొనరావుపేట మండల కేంద్రంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల ఎంఆర్‌పిఎస్ నాయకులతో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్ము రాజశేఖర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కుమ్మరి దిలీప్ కుమార్ మాదిగ, గొర్రె సుధాకర్ మాదిగ, కుమ్మరి రవి, ప్రధాన కార్యదర్శిగా బొద్దు శంకర్ మాదిగ, కార్యదర్శిగా జింక అనూక్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా మునిగే లక్ష్మణ్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా భూంపల్లి శ్రీనివాస్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా మిడుదొడ్డి మల్లయ్య మాదిగ, మొకనపల్లి రాములు మాదిగ, బడే గంగారాం మాదిగ, ఎర్రోళ్ల చంద్రయ్య మాదిగ, దండు స్వామి మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, గుండా థామస్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్స్ సావనపల్లి రాకేష్ మాదిగ, నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ, దొబ్బల ఆనంద్ మాదిగ, పసుల బేష్ కుమార్ మాదిగ, దండోరా కళా మండలి జిల్లా ఉపాధ్యక్షులు పసుల దుర్గయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ చందుర్తి మండల అధ్యక్షులు తర్రె శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు మంగలి చంద్రమౌళి మాదిగ, ఆవునూరి లచ్చయ్య మాదిగ, అంకని ప్రభు మాదిగ తదితరులున్నారు.



# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 25వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో జిల్లా విద్యార్థినుల ప్రతిభ

కొడిమ్యాల, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడర్న్ కబడ్డీ పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో జగిత్యాల జట్టు బాలికలు ప్రతిభను కనబరిచారు. సోమవారం జరిగిన పోటీల్లో రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచి ట్రోఫీ గెలుచుకున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరె తిరుపతి తెలిపారు. గేమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని గుండ హాసిని ని పలువురు అభినందించారు.





# రాజన్న సేవలో టాలీవుడ్ నటుడు తిరువీర్



వేములవాడ, ప్రభాతవార్త. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం టాలీవుడ్ నటుడు తిరువీర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# సంక్రాంతి కానుకగా పసుపు బోర్డు

**- బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కర్ బాలాజీ**

కొనరావుపేట, ప్రభాతవార్త. ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్రాంతి కానుకగా తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోడీ పసుపు బోర్డును ప్రకటించారని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కర్ బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొనరావుపేట మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతా పార్టీల్లాగా అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోకుండా రాజకీయం చేస్తున్న పార్టీల్లాగా కాకుండా జనం కోసం ఆలోచించే పార్టీ బిజెపి అని ఆయన అన్నారు. ప్రజల్లో రోజు రోజుకు బిజెపిపై మరింత ఆదరణ పెరుగుతుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ తన సత్తాను చాటనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, నాయకులు బైరగోని సురేష్, చర్లపల్లి వామన్, కూస సురేష్, చీకటి మధు, సురేష్, తిరుపతి, అఖిల్, లక్ష్మణ్, విజయ్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

# బిజెపి మండల అధ్యక్షుడుని సన్మానించిన కేంద్ర మంత్రి



చందుర్తి జనవరి 15 ప్రభాతవార్త: చందుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా నియామకమైన మొకిలే విజేందర్ ను మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శాలువతో సన్మానించారు, ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ నూతనంగా నియమింపబడ్డ బిజెపి మండల అధ్యక్షులు పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగాలన్నారు, నూతనంగా నియమింపబడ్డ మండల అధ్యక్షులకు మండల పార్టీ క్యాడర్ పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, అసెంబ్లీకన్వీనర్ మర్రసత్తయ్య, నాయకులు గోపు బాల్ రాజు, బండ మల్లేశం, సంటి మహేష్, కొలె కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సిపిఎల్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్

చందుర్తి జనవరి 15 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని గత 3 రోజుల నుండి జరుగుతున్న సిపిఎల్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ క్రికెట్ పోటీలను నిర్వహించారు,మొదటి బహుమతి మార్త రాజుజట్టు,రెండో బహుమతి రాకేష్ టీం గెలుపొందారు, విజేతలకు సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్ , లింగాల మల్లయ్య, భాస్కర్, ఎండి, అజీజ్ బహుమతులను ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో నక్క యాకోబ్, ఒరుగంటి వెంకటేష్, రాకేష్, మహేష్, సాయి,సందీప్,రాంబాబు,నిశాంత్ ,క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఈ నెల 18 నుంచి 22 వరకు త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

**- ఆరాధన ఉత్సవాలకు ముస్తాబవుతున్న రాజన్న ఆలయం**

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సంవత్సరానికి ఒకసారి జరిగే త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలకు రాజన్న ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. సంవత్సరానికి ఒకసారి త్యాగరాజును స్మరించుకుంటూ జరిగే ఆరాధన ఉత్సవాలకు నివాళి అర్పించడానికి సంగీత విద్వాంసులు వస్తారు. ప్రతి సంవత్సరం రాజన్న ఆలయంలో త్యాగరాజును స్మరించుకునే భాగ్యాన్ని రాజరాజేశ్వర స్వామి అధికారులు భక్తులకు కల్పిస్తున్నారు. 72వ త్యాగరాజ ఆరాధన మహోత్సవాల వార్షికోత్సవ నేపథ్యంలో సంక్రాంతి పర్వదినం రోజున ప్రభుత్వ విప్ శ్రీనివాస్‌కు ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

- గ్రామ సభల ద్వారా తుది లబ్ధిదారుల ఎంపిక.
- జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:



అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని లోని శ్రీ లక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి గ్రామ సభ ల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభ ల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ , సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్ల రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 202324 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని, మనకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకోవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో , జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ పాల్గొన్నారు.




## బోయిని పేటలో వైభవంగా లక్ష్మి దేవర బోనాల జాతర

బోనాలు సమర్పించిన మహిళలు

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు బోయిన్ పేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి బోనాల జాతర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకొని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల బంతిపూలతో దేవాలయం చుట్టూ సువర్ణ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్ష్మిదేవికి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. లక్ష్మి దేవర పట్నాలు వేసి అమ్మవారి బండారిని తీసుకొని ముడుపులు చెల్లించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున నిర్వహించే ఈ లక్ష్మీ దేవర బోనాల జాతరకు వేలాదిమంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా అమ్మవారి అండ తప్పకుండా ఉంటుందని అడిగిన వరాలు ఇచ్చే మహాలక్ష్మి దేవిగా అభయమిస్తుందని భక్తుల విశ్వాసం. బోనాల జాతరకు మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ సురేష్ రెడ్డి, కౌన్సిలర్లు కాయత సమ్మయ్య, నక్క నాగేంద్ర శంకర్, బిజెపి అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతి కుమార్, సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి3 లో పర్యటించిన స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్షరెడ్డి బుధవారం రామగుండం 3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించారు. జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సన్మానించారు. ఈ సందర్భంగా రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, డిపిఎం గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో కొదురుపాక, విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి( బిపి, షుగర్, క్యాన్సర్) లాంటి వ్యాధుల నమోదు ప్రక్రియ లక్ష్యాలు సాధించాలని రికార్డులను పరిశీలించారు. టీబీ, మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై లక్ష్యాలు సాధించాలని ఈ సందర్భంగా వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొదురుపాక వైద్యాధికారిని డాక్టర్ రేణు ప్రియాంక, విలాసాగర్ వైద్యాధికారిని డాక్టర్ అనిత, డిప్యూటీ డిఎం రాజ్ కుమార్, సిహెచ్ఓ సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు

మంథని ప్రభాతవార్త:



ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 69వ జన్మదిన వేడుకలు బిఎస్పి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపించేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బహుజన వర్గాల ప్రజలు మాయావతిని ప్రధానిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జ వరికిల్ల మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఇరుకిల్ల రాజనర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బోందాల, పెద్దపల్లి నిమాజీ జిల్లా అధ్యక్షులు గోట్టె రాజు, పెద్దపల్లి నియెజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామగుండం నియెజకవర్గ ఇంచార్జ ఇరుకిల్ల కనుకయ్య, అధ్యక్షులు జనగామ లింగయ్య, పెద్దపల్లి నియెజకవర్గ కార్యదర్శి సాతురి అనిల్, మళర్ మండల అధ్యక్షులు నక్క మహెష్, ఎస్ సంపత్, మంథని నియెజకవర్గ సినియర్ నాయకులు ఇరుగురాల సదానందం, మల్లరపు రవిందర్, రామగిరి మండల అధ్యక్షులు రేణికుంట్ల మల్లేష్, బూడిద సంజి, మంథని నియెజకవర్గ నాయకులు రామ్షాన్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, బీవిఎఫ్ జిల్లా నాయకులు మచ్చ రాహుల్ ఇరుగురాల సాగర్, రామగుండం కార్పోరేషన్ అధ్యక్షులు మాహంకాలి మహెష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద్, గోదవరిఖని పట్టణా ఆధ్యక్షులు సిరికోండ సది, నీలం గణేష్, తాండ్ర శంకర్ తాండ్ర శంకర్, జనగామ రమేష్ పాల్గోన్నారు.

## ఘనంగా ముగిసిన ధనుర్మాస భజన కార్యక్రమం

-చక్రీభజనలో పాల్గొన్న భక్తులు

మంథని ప్రభాతవార్త:

ధనుర్మాసమును పురస్కరించుకొని స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజులపాటు నిర్విరామంగా నిర్వహించిన భజన మంగళవారం (అర్ధరాత్రి) వరకు కొనసాగిన నిర్వహించిన కార్యక్రమం "చక్రిభజన"తో ఘనంగా ముగిసింది. డిసెంబర్ 16 నుండి జనవరి 14 అర్ధ రాత్రి వరకు నెలరోజుల పాటు అన్ని వాడలకు చెందిన భక్తులు ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మకర సంక్రాంతి పర్వదినమున పురస్కరించుకొని ఆలయంలో భజనపరులు పాలీలకు చెందిన భక్తులతో చక్రి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. చూడముచ్చటగా కొనసాగిన ఈ భజన కార్యక్రమంలో పట్టణంలోని వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. స్థానికంగా ఎంతో ప్రతిష్టాత్మకత కలిగిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో పది సంవత్సరం ధనుర్మాసంలో నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని ని ర్వహిస్తుంటారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ భజన కార్యక్రమంలో అవధానుల శ్రీనివాస్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం, మహావాది విజయ్ కుమార్, శ్రీరభట్ల నరహరి, అవధానుల (భయ్యాగారి) రాజు, రామడుగు శ్రీనివాస్, శ్రీరభట్ల పురుషోత్తం, గట్టు లక్ష్మీ రాజ్యం, విష్ణు దాస్, మారుపాక నాగన్న, బాపు, అవధానుల హరి, పల్లి సత్యనారాయణ, చొప్పకట్ల హనుమంతు, నల్లగొండ శ్రీనివాస్, రంగి శివకుమార్, అవధానుల మధు, మహావాది కృష్ణమోహన్, బొబ్బిలి శ్రీనివాస్, కొంతం మోహన్, రావికంటి మనోహర్, రేపాల సత్యనారాయణ, భద్రయ్య, మోహన్, బ్రహ్మం, తల్లం శ్రీనివాస్, గంగా శంకర్, జంబోజి రాజేశం, బండారి ప్రసాద్, చందు, ఒల్లాల విజయ్ కుమార్, కొమురవెల్లి కృష్ణమూర్తి, రావికంటి రమేష్ రిటైర్డ్ ఉద్యో గి కొమురోజు శ్రీనివాస్, నాగేందర్, అవధానుల సరోజన, గట్టు మాధవి భక్తులు ఆలపించిన భజన భక్తులను మంత్రముగ్ధులను చేసింది.



# ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ప్రభాతవార్త:**

ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం 75 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 75 లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 82 మంది లబ్ధిదారులకు రూ .24.11 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గత ఆగస్టు నుండి డిసెంబర్ వరకు కోట్లాది రూపాయల విలువగల చెక్కులను కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ , సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసిల ద్వారా లబ్ధిదారులకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్



కార్డులు అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నపేటలో వాలిబాల్ టోర్నమెంట్

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేటలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు . ఈ పోటీలలో పది జట్లు పాల్గొనగా విన్నర్ గా మల్లన్నపేట, రన్నర్ గా పోలాస టీం గెలుపొందారు జగడం బాయ్స్ యూత్ మల్లన్నపేట కు మూడు వేల రూపాయల నగదు బహుమతిని మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ అందజేశారు ,విన్నర్ టీంకు పది హేను వందల రూపాయలను మాజీ వార్డ్ సభ్యుడు కడమండ సుమన్ అందజేశారు. మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ సహకారంతో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లను స్థానిక నాయకులతో కలిసి సంతోష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంగళపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్, నాయకులు దుర్గం చంద్రయ్య, గొట్టిపలుకుల తిరుపతి, కళ్లెం రాజన్న, లక్కం మల్లయ్య, గుండ రాజన్న, కడమండ నారాయణ, రమేష్, సుధాకర్, నరేష్, లక్కం ముని తదితరులు పాల్గొన్నారు.

## అపార్ కార్డ్ గురించి అవగాహన సదస్సు

### -టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు

**ధర్మారం ప్రభాతవార్త:**



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఎయిడెడ్ స్కూల్స్ లలో, కాలేజీలలో అపార్ కార్డు గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు అన్నారు. ధర్మారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపార్ అంటే ఆటో మేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అని తెలిపారు. దీనిని కేంద్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తున్నారని అన్నారు. అందరికి ఆధార్ కార్డు ఉండి దానిలో 12అంకెల నంబర్ ఉంటుందని ఆ నంబర్ కొడితే అందరి బయోడేటా తెలుస్తాయని అన్నారు. అలాగే పాన్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు తెలుస్తాయని, ఆధార్ కార్డు దేశ పౌరునిగా ఏ విధంగా గుర్తింపునిస్తుందో అలాగే విద్యార్థులకు కూడ కేజీ టు పీజీ వరకు ప్రైవేటు ప్రభుత్వ కాలేజీ యూనివర్సిటీలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారికి ఒక ఐడి కార్డు ఎలా జారీ చేస్తారో ఆ ఐడి కార్డు పేరే అపార్ అంటారని తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు చాలా వరకు బెనిఫిట్స్ జరుగుతాయని అన్నారు. . భౌతికంగా, ఫిజికల్ గా ఎలాంటి సర్టిఫికెట్స్ వెంట తీసుకు వెళ్లకుండా అపార్ కార్డు నెంబర్ ఇస్తే ఉద్యోగాలకు, పాఠశాల, కాలేజీ, యూనివర్సిటీలలో మార్చుకొనుటకు సులువుగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. బర్త్ సర్టిఫికెట్స్ లో ఒక పేరు స్పెల్లింగ్ మిస్టేక్స్ తో ఉంటుంది, స్టడీ సర్టిఫికెట్స్ లో స్పెల్లింగ్ మిస్టేక్స్ తో ఒక పేరు ఉంటుంది, తల్లిదండ్రుల పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ తో ఉంటాయి వీటిని సరి చేసుకోవడానికి ఈ ఆపార్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు, విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ తో, కరస్పాండెన్స్ తో సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ విద్యా విధానం 2020 లో కేంద్ర విద్యా విధాన పరిషత్ అన్ని రాష్ట్రాలలోనూ ఈ అపార్ కార్డును పాస్ చేయించిందని అన్నారు. ఆధార్, బర్త్, స్కూల్ సర్టిఫికెట్స్ లో తప్పులు లేకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని దార మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం, కాల్వ కుమార్, పేరెంట్ వడ్కాపురం రవి. తదితరులు పాల్గొన్నారు.

## చికెన్, మటన్ దుకాణాల వద్ద రద్దీ

**గొల్లపల్లి ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రం తో పాటు ,మండలం లోని ఆయా గ్రామాలలో చికెన్, మటన్ దుకాణాలు మంగళవారం కిటకిటలాడాయి. తెలంగాణలో సంక్రాంతి పండుగ రోజున అత్యధికులు మాంసాహారంతో భోజనం చేస్తుంటారు. దీంతో మంగళవారం తెల్లవారుజాము నుంచే మాంసం దుకాణాల వద్ద కొనుగోలుదారులు బారులు తీరారు. చికెన్, మటన్ మాంసం దుకాణాలతో సంబంధం లేకుండా కొన్నిచోట్ల గొర్రెపోతులు, మ్యాక లను కోసి, వాటాల వారీగా అమ్మకాలు సాగించారు. నాటు కొల్లకు గిరాకీ పెరిగింది మండల కేంద్రము లో నాలుగు మటన్ దుకాణాలు ఉండగా ఒక్కో మటన్ దుకాణాదారుడు సుమారు నాలుగు ఐదు క్వింటాళ్ల మటన్ అమ్మకాలు సాగించారు. చికెన్ దుకాణాల వద్ద కూడా బారులు తీరారు.

## యువకులకు క్రికెట్ పోటీలు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



వ్యక్తిత్వ వికాసం మానసిక ఉల్లాసం కొరకు క్రీడలు దోహదపడతాయని బిఆర్ ఎస్ పార్టీ విద్యార్థి భాగం అధ్యక్షులు ఆవారి చందు అన్నారు. మల్లన్న పేటలో నిర్వహించిన క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులు అందజేశారు. గ్రామంలోని యువతకు అందు బాటులో ఉంటూ తన వంతు సహకారం అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు

## శ్రీరాములపల్లిలో ముగ్గుల పోటీలు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



గొల్లపల్లి మండలంలోని శ్రీ రాములపల్లి లో సంక్రాంతి పండుగ సందర్భంగా గుడేటి కాపు సంఘ భవనంలో కీర్తిశేషులు నల్ల రాజిరెడ్డి జ్ఞాపకార్థం నల్ల రాంరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, యువతులు తరలివచ్చి ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా 2116/ రెండో బహుమతి 1116/, మూడో బహుమతి 516 రూపాయలు నిర్వాహకులు మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిస్టంపేట రామ్ చరణ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ , గుడేటి కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఆర్ పిఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

**ఎండపల్లి, ప్రభాత వార్త:**

మండలంలో ఎంఆర్ పిఎస్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు వెయ్యి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా ఎండపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి వడ్కాపురం అశోక్ ఆధ్వర్యంలో పడకల్ గ్రామ కమిటీ వేయడం జరిగింది, గ్రామ శాఖ అధ్యక్షులు వడ్కాపురం రవి ఉపాధ్యక్షులుగా వడ్కాపురం మల్లేశం, ప్రధాన కార్యదర్శి వడ్కాపురం కొమురయ్య, అధికార ప్రతినిధి వడ్కాపురం పోచమల్లయ్య, ప్రచార కార్యదర్శి బచ్చల మల్లయ్య, కోశాధికారిగా వడ్కాపురం అజయ్, కార్యవర్గ సభ్యులుగా రవి , రాజయ్య, నర్సయ్య ,శ్రీనివాస్, లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అంతర్జాల ప్రకటనలో పేర్కొన్నారు



## వైశ్యభవన్ లోసామూహిక పంచవటి నోము

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో వైశ్య భవన్ లో మహిళలచే సామూహిక పంచవటి నోము నిర్వహించారు. గొల్లపల్లి మండలానికి చెందిన ఆర్యవైశ్యులు వివిధ ప్రాంతాల లో స్థిరపడగా వారూ సామూహిక పంచవటి నోములో పాల్గొన్నారు సుమారు 130 మంది మహిళలు ఉపావాసాలతో నోములో కూర్చుండగా పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి నోము కార్యక్రమాన్ని తిలకించారు. ముందుగా వాసవి మాత ఆలయం నుండి ఉత్సవ విగ్రహాన్ని తీసుకువచ్చి నోము వద్ద ఉంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యొక్క నొములో లక్ష పసుపు కొమ్ములు, పూల బండి, పండ్ల బండి, గాజుల బండి, కూరగాయల బండ్లను ఉంచి కృష్ణ పూజారి వేదమంత్రోత్సవాలను నడుమ సామూహిక నోములు నిర్వహించారు. మహిళలు సుమంగళిగా, సౌభాగ్యంతో ఉండాలని వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. కార్యక్రమం అనంతరం సంఘ సభ్యులకు మహిళలకు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు అనంతుల భూమయ్య, వాసవి మాత ఆలయ కమిటీ అధ్యక్షులు చాడ సత్తయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి వెలిచాల బుచ్చయ్య, ఉపాధ్యక్షులు పాత సంతోష్, శీల శివకుమార్, కోశాధికారి పల్లేర్ల గంగాధర్, మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాడ వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి దొంతుల రాజేశం, ఎర్ర మల్లేశం, ఎర్ర సంపత్, క్యాస సతీష్, ఎల్లెంకి రమేష్, రాజేందర్, సతీష్, మహిళలు, యువతులు, యువకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా కాట్రేవుల పండుగ

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



కొనరావుపేట మండలం కనగర్తిలో సంక్రాంతి సందర్భంగా రైతులు కాట్రేవుల పండుగను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు తమ పశువులను శుభ్రంగా కడిగి ఎడ్లకు, బర్ల కొమ్ములకు తైలాలను పూసి అందంగా అలంకరణ చేశారు. పందిరి వేసి పశువుల కాపరిగా బావించే కాటమ రాజు ప్రతిమ, పశువుల ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. నైవేద్యాలను సమర్పించారు. పూజించిన జలాలను పశువులపై చల్లారు. పశువులను కాటమ రాజు ప్రతిమ చుట్టూ తింపుతూ తమ పశు సంపదను కాపాడాలని వేడుకున్నారు. తాతల కాలం నుంచి వస్తున్న ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ వేడుకల్లో సింగల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, రైతు నాయకుడు బెంద్రం శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి

- రామగిరి కోట ను టూరిజం హబ్‌గా మార్చండి
- కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

మంథని - ప్రభాతవార్త:



రామగిర్తిని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి... అభివృద్ధి చేయాలని అదేవిధంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందు కుంటున్నాయి కేంద్ర మంత్రి వివరించారు ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరు నిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి నది పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగ నున్నాయి తెలిపారు. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయోచ్చు.



ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలనీ కోరారు. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాల్తి అని విజ్ఞప్తి చేశారు. రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్రఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సి న అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాల్తి అని కోరారు.

# ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా సమకృత కార్యాలయంలో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన కూనవేణి నర్స య్య గ్రామ సర్వే నెంబర్ 464/4లో గల 5 ఎకరాల ప్రభు త్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన బుస్స లింగం గ్రామ సర్వే నెంబర్ 365/అ/2లో ఎకరం ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం



కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. మీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి నియోజక వర్గ స్థాయి సమన్వయ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గణతంత్ర దినోత్సవం ఈ నెల 26న నుంచి ప్రభుత్వం ప్రారంభించే 4 నూతన కార్యక్రమాల ద్వారా పారదర్శకంగా అర్హులకు లబ్ది చేకూర్చాలని జిల్లా కలెక్టర కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం అమర్ చంద్ కల్యాణ మండపంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై నిర్వహించిన పెద్దపల్లి నియోజక వర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహశీల్దార్, మండల వ్యవసాయాధికారి పర్యవేక్షణలో భూ భారతి నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైత భరోసా జాబితా నుంచి సదరు లబ్ధిదారులను తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12వేల రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన



భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డుల లేని కుటుంబాలకు మండలాలలో ఎంపిడిఓలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రొసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వేహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశ్యం ప్రజలకు వివరించాలని అన్నారు. జనవరి 23లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్‌లైన్‌లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జడ్పి సిఈఓ నరేందర్, డిసిఓ శ్రీమాల, ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహశీల్దార్ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

# బి.ఆర్.ఎస్ పాలకులు చేసిన నిర్వాకం వల్ల ఈ రోజు ఈ పరిస్థితి

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం రిజర్వాయర్లో ఉండాల్సిన నీటి సామర్థం కంటే తక్కువ నీటి నిల్వ ఉందని, దీని వలన పంట సాగుకు ఇబ్బంది కలుగుతుందని రైతులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి విన్నవించగా విప్ వెంటనే స్పందించి బుధవారం రోజున ఇరిగేషన్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రిజర్వాయర్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ధర్మారం మండలంలోని మేడారం చెరువుకు గొప్ప చరిత్ర ఉందని, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో ఇట్టి చెరువును రిజర్వాయర్ గా మార్చి పైప్ లైన్ ద్వారా సిరిసిల్ల సిద్దిపేట కు హరీష్ రావు నీటిని తరలించడం జరిగిందని, అయినప్పటికీ ఇక్కడి బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజప్రతినిధులు ఒక్క మాట కూడా మాట్లాడలేదని, ఇక్కడి ప్రాంత రైతాంగానికి నీటి అవసరం ఎంత ఉంది, నీళ్ళ వాట ఎంత వంటి వాటిని గత పాలకులు పట్టించుకోలేదని, గత పాలకులు చేసిన నిర్వాకం వల్ల ఈ రోజు ఈ పరిస్థితి ఏర్పడిందని, ధర్మపురి తలపున గోదావరి ఉన్న, ధర్మారం మండలంలో మేడారం రిజర్వాయర్ ఉన్న ఇక్కడి రైతంగానికి సాగు నీరు అందించే విషయంలో గత పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని, నేను స్వయంగా ఇట్టి విషయాన్ని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వారు వెంటనే స్పందించి గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయడం జరిగిందని, మేడారం రిజర్వాయర్ ను కూడా ఈ రోజు నింపడం జరుగుతుందని, త్వరలోనే ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గంలో పర్యటన ఉంటుందని, వారి ఆధ్వర్యంలో ఈ ప్రాంత ఇరిగేషన్ పైన ఒక రివ్యూను ఏర్పాటు చేసి సాగు నీటి విషయంలో శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక నిధులు

– పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయుటకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మండ లంలోని గొల్లపల్లి గ్రామంలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులు రూ.10 లక్షల రూపాయలతో తలపెట్టిన సిసి రోడ్డు ప్రనులను బుధవారం ప్రజాప్రతినిదులు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు రూ.1 వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే రైతు భరోసా ఎకరానికి రూ. 12 వేలకు పెంచడం జరిగిందని అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రభుత్వం పై నిత్యం ఏదో ఒక అంశంను తీసుకొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్, నామని రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, కల్లేపల్లి జాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుండి 20 వరకు వ్యవసాయ యోగ్యం కానీ భూముల సర్వే

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు

Schedule for Identifaction of Cultivated Areas for IA Rythu bharosa of Jammikunta

| Sl. No | DATE | Village | Name of the AEO | Name of the Revenue |
|---|---|---|---|---|
| 1 | 1/16/2025 | Vilasagar | G.Achyath | Md Nadeem |
| 2 | 1/16/2025 | Saidabad | G Rajesh | G Shannkar |
| 3 | 1/17/2025 | Madipalli | T Ramprasad | G Shankar |
| 4 | 1/17/2025 | Bijigirishareef | M Mahendar | Md Nadeem |
| 5 | 1/18/2025 | Vavilala | G.Achyath | Md Nadeem |

ప్రక్రియ కోసము నేటి నుండి ఐదు రోజుల పాటు తేదీ 16.01.2025 నుండి 20.01.2025 వరకు రెవెన్యూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సర్వే నిర్వహించబడుతుందని జమ్మికుంట మండల తహశీల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ఇవ్వబడిందని రైతు సోదరులు గమనించి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. 16న విలాసాగర్, సైదాబాద్ గ్రామాలలో 17న మడిపల్లి, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో 18న వావిలాల, జమ్మికుంట 19న తనుగుల 20న ధర్మారం, కోరపల్లి గ్రామాలలో సర్వే జరుగుతుందని వారు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు...

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ సందర్భంగా జమ్మికుంట బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి



తీసుకున్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కౌశిక్ రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. భేషరతుగా అక్రమ కేసులు ఎత్తి వేయాలన్నారు. లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పోలీసుల అదుపులో బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్లు జుగురు సదానందం, పొనగంటి మల్లయ్య, మొలుగూరి మొగులయ్య తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాల పరిశీలన పై అధికారుల సమావేశం

*వీణవంక, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అందించే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఆహార భద్రత కార్డుల పరిశీలనతో పాటు తుది జాబితాను సిద్ధం చేయడానికి



రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, గ్రామ పంచాయితి కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల తో మంగళవారం ఎంపిడిఓ ఎం. శ్రీధర్ అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి కొమురయ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 19 వ తేదీ వరకు అధికారులకు కేటాయించిన గ్రామాల్లో పారదర్శకంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. తుది జాబితాలో లబ్ధి దారులను ఈ నెల 21 నుండి 23 వరకు ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయితీల్లో సభ నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఉప తహశీల్దార్ నిజామొద్దిన్, ఎంపీఓ సురేందర్, పశు వైద్య అధికారి, పంచాయితీ కార్యదర్శు లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ జయంతి వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి 59 వ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి తో మార్కెట్ డైరెక్టర్ సునీల్ లు మాట్లాడుతూ ఆయన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, నేతలు చిన్నాల ఐలయ్య, మిరియాల సమ్మిరెడ్డి, ఆవాల రామకృష్ణ, గొట్టే రాజయ్య, రాంగోపాల్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



## మాదిగల మహా ప్రదర్శన విజయవంతం చేయాలి

*జమ్మికుంట/హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ లో మాదిగ కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుడు రామంచ భరత్



ఆధ్వర్యంలో పలువురు డప్పు కళాకారులు ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు డప్పులు వాయిస్తూ, పాటలు పాడుకుంటూ ర్యాలీ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభు, రాం రాజేశ్వర్, యంఎస్పి రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, ఇల్లందుల సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, బొడ్డు ఐలయ్య, బత్తుల రాజలింగం, మొలుగూరి కొమరయ్య, దానంపల్లి ఐలయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, బొరగాల సారయ్య, ఆకునూరి అచ్యుత్, మేకల మొగిలయ్య, కుక్కముడి సంపత్ పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి పండుగ వేడుకలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సంక్రాంతి పర్వదినం సందర్భంగా జరిగిన సంక్రాంతి వేడుకలు ప్రజల ఆనందోత్సాహాల మధ్య మంగళవారం ఘనంగా జరిగాయి. వేడుకలను పురస్కరించుకొని నూతన ఆంజనేయస్వామి దేవాలయ కమిటి చైర్మన్ కొలిపాక శంకర్, వైస్ చైర్మన్ బల్లు పున్నం చందర్, డైరెక్టర్లు ప్రతాప నాగరాజు, భూసారపు శంకర్ తదితరులు వేడుకలకు ఏర్పాట్లు నిర్వహించారు. దేవాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరింపజేశారు. భక్తుల తాకిడిని తట్టుకోవడానికి ప్రత్యేక భారీకేట్లను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం డాన్స్ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో పిల్లలచే కూచిపూడి నృత్య ప్రదర్శన పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల ఆనవాయితి ప్రకారం ఆరెవాడ, ప్రతాపవాడ, ఇతర వాడల నుండి ఊరేగింపు బండ్లు అందంగా అలంకరింపజేసి డప్పు చప్పుళ్లతో అందమైన విద్యుద్దీపాలతో రథాలను సిద్ధం చేశారు. వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముత్యం రాజు, కుమారస్వామి, ప్రతాప మంజుల తదితరులు పాల్గొన్నారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సంక్రాంతి వేడుకలకు ప్రత్యేక అతిథిగా వచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఊరేగింపు రథాలను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూనస్ అలీ, పలువురు మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, పోలీసులు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



## సభలో హామీ ఇచ్చి..... మోసగించిన ముఖ్యమంత్రి......

### -- రాష్ట్ర కో ఆర్డినేటర్

*వీణవంక, ప్రభాత వార్త:*

ఎస్సీ వర్గీకరణ కు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తానని నిండు శాసన సభలో హామీ ఇచ్చి మాల ఎమ్మెల్యేలు వివేక్, నాగరాజు, మేడి సత్యం లాంటి మాటలకు తలొగ్గి నేటి వరకు అమలు చేయకుండా మోసగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎంఆర్పిఎస్ కళా బృందం రాష్ట్ర కో ఆర్డినేటర్ రామంచ భరత్ విమర్శించారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తిరిగి మాదిగల సత్తా చాటేందుకు వచ్చే నెల 7 వ తేదీన లక్ష డప్పులు, వెయ్యి గొంతుకలతో ఏర్పాటు చేసిన మహా సభను విజయవంతం చేసేందుకు ప్రతి మండలం నుండి డప్పులతో కదిలి రావాలని ఎంఆర్పిఎస్ కళా బృందం రాష్ట్ర కో ఆర్డినేటర్ రామంచ భరత్ చేపట్టిన పాదయాత్ర అందులో భాగంగా వీణవంక మండలం చేరుకుంది. ఈ సందర్భంగా మండల ఎంఆర్పిఎస్ నేతలు, మాదిగ మాజీ ప్రజా ప్రతినిధులు డప్పు చప్పుళ్ళు తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ మండలం నుండి ఇంటికో డప్పు తో తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి అంబాల మధునయ్య, మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ లు కొమురయ్య, సారయ్య, శ్రీనివాస్, రమేష్ లతో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేకపూజలు

నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త

మకరజ్యోతి దర్శనం పురస్కరించుకొని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప



దేవాలయం ప్రాంగణం యందు ఆలయ కమిటీ స్వామివారి ఆభరణాలు నగరంలో శిరస్సుపై ధరించి ఊరేగింపుగా ఆలయ దర్శనం చేసుకొని జ్యోతులు వెలిగించారు. కమిటీ బృందం చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, సైఫా సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాంఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, కార్తిక్, ఆలయ గుమస్తా, దేశిరాములుతో పాటు కమిటీ బృందం స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దిని కలిసిన నాయకులు

నల్లబెల్లి, జనవరి 15, ప్రభాతవార్త

మండలంలోని సంక్రాంతి కనుమ పర్వదినం సందర్భంగా నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని వారి స్వగృహంలో నల్లబెల్లి



బిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇంచార్జులు ఇంగ్లి శివాజీ, మామిళ్ల మోహన్‌రెడ్డి, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, పాండవుల రాంబాబు, మాటూరి హరీష్, బొమ్మిడి శివరెడ్డి, బోడ సురేష్, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## 'కంది'వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చెన్నారావుపేట, జనవరి 15, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని కొసవాడలో కంది వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి, కంది రవిచైతన్య రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 105మంది పోటీదారులు ఇందులో పాల్గొని తీరొక్క రంగులతో వివిధ అంశాలపై వేసిన ముగ్గులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో రొడ్డ సుకన్య ప్రథమ, గాదరాజ పూజ, ఉప్పునూతుల సమత ద్వితీయ, పర్శ స్రవంతి తృతీయ, అల్లాడి స్రవంతి నాల్గవ స్థానంలో నిలిచారు. వీరితో పాటు పోటిల్లో పాల్గొన్న మిగతా వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మ శక్తిని పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడుతాయన్నారు. అంతేగాక ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతుల రాజు, రాయరాకుల శ్రీకాంత్, పర్శ రాజేష్, ఉప్పుల రాంప్రసాద్, వైనాల శ్రీరాం, అఖిల్, కార్తిక్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.





## విప్లవ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

### -ఐఎఫ్‌టియు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగెల కుమార్

నర్సంపేట, జనవరి 15, ప్రభాతవార్త

భారత కార్మిక సంఘాల సమైక్య రెండు ఐఎఫ్‌టియు ఈ నెల 18వ తేదిన భద్రాద్రి కొత్తగూడెంలో విలీన సభ జరుగుతున్నాయని ఈ సభను నేటి కార్మిక వర్గం విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని నర్సంపేట ఐఎఫ్‌ట్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు బరిగెల కుమార్, గొర్రె ప్రదీప్‌లు



పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేటలోని స్థానిక న్యూడెమాక్రసీ పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు కుమార్, ప్రదీప్‌లు మాట్లాడుతూ భారత కార్మిక వర్గంలో ఐఎఫ్టియుకు ఒక చారిత్రక నేపథ్యం ఉందని 1978లో ఏర్పడినటువంటి ఐఎఫ్టియు నాటి నుండి నేటి వరకు కార్మిక సభ్యుల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తుందని తన చరిత్రను ఎన్నో విజయాలను సాధించిందని ప్రస్తుత పాలకవర్గాలు వృత్తి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక వర్గాన్ని సంఘటితం చేస్తుందని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వస్తుందని దేశవ్యాప్తంగా గుర్తింపు కలిగిన సంఘాలు కార్మిక వర్గానికి చేస్తున్న ద్రోహాన్ని వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక వర్గ విప్లోవోద్యమ నిర్మాణానికి కృషి చేస్తుందని అన్నారు. నేడు కార్మిక వర్గం దేశంలో అధికారంలో ఉన్నటువంటి పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న దోపిడి విధానాల మూలంగా కార్మిక వర్గం దక్కుతోచని స్థితిలు ఉన్నాదని అటువంటి కార్మిక వర్గానికి చేయూతనివ్వాల్సిన అవసరం విప్లవ కార్మిక వర్గం మీద ఉందని అందుకు కార్మిక వర్గం ఐఎఫ్‌టియు పక్షాన నిలబడి ఉండాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరుణ్‌అశోక్, గొర్రె ప్రదీప్, శివ, కుశకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన పెద్దమ్మ బోనాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మంగళవారం పెద్దమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి ముదిరాజు ల ఆధ్వర్యంలో. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ రోజు నిర్వహించే బోనాల సందర్భంగా గ్రామంలోని ప్రతి ముదిరాజ్ ఇంటి నుండి పెద్దమ్మతల్లి బోనాలతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ముఖ్య వీధుల నుండి డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాలతో, ఆనంద కోలాహలముతో మహిళలు బోనాలను నెత్తిన భూని పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు చేరి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లాపాపలు చల్లంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ఆ పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పలువురు నాయకులను సొసైటీ అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం సొసైటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు రానవేన శ్రీనివాస్, చిలువేరు శ్రీనివాస్, బంగారి రాజనర్సు, చొప్పరి మొగిలి, బంగారి లావణ్య రమేష్, రాణవేన క్రాంతి, చొప్పరి సదానందం, చెప్పాల శ్రీనివాస్, బంగారి శ్రీనివాస్, రాణవేన రమేష్, బండారి ఓదెలు, అక్కల రవి, చిలువేరు రమేష్ తో పాటు నాయకులు కొలిపాక నరసయ్య, గోపగోని సారయ్య గౌడ్, వంగల తిరుపతిరెడ్డి ,రామిడి తిరుపతిరెడ్డి ,గాజన వేన సదయ్య ,జూకంటి శిరీష, ఆడెపు రాజు, మాదాసి సతీష్, సబ్బని రాజమల్లు, అల్లం దేవేందర్, పొట్యాల మొండయ్య, మొగిలి సదానందం, జిన్న రామచంద్రారెడ్డి, ఆరెల్లి రమేష్, సుదాటి కరుణాకర్ రావు,పలువురు ముదిరాజ్ గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపిన వైద్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పై గత ఆదివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ లో చేసిన అనుచిత వ్యాఖ్యలు అనుచిత ప్రవర్తన ఘటనపట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఖండించింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను బుధవారం అసోసియేషన్ జగిత్యాల శాఖ కార్యవర్గ సభ్యులు, వైద్యబృందం దరూర్ క్యాంపులోని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..ప్రజలు మెచ్చుకునే నాయకుడు, వైద్యుడు డా. సంజయ్ కుమార్ పట్ల తోటి శాసనసభ్యుడు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యంలో సరి అయ్యింది కాదన్నారు.ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. డాక్టర్ జి హేమంత్, డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్ జి శ్రీలత, డాక్టర్ రజిత, డాక్టర్ సుధీర్ కోటగిరి, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చింతా రమేష్, డాక్టర్ రాంబాబు తదితరులు ఉన్నారు

## గురుకులాల్లో ప్రవేశాల కొరకై పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎస్సీ ఎస్టీ బీసీ సాధారణ గురుకులాల్లో 202526 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల బలోపేతానికి కృషి చేస్తుందని,విద్యార్థుల కు నాణ్యమైన భోజనానికి 40 శాతం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అని అన్నారు.జిల్లా అధికారులను సైతం గురుకులాలో ఒక రోజు బస చేయాలని బాధ్యతలు అప్పజెప్పారని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధృవపత్రాల సత్వర జారీ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు అందుబాటులో ఉంటారని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ సునీత, నాయకులు మనోహర్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి,,దుమల రాజ్ కుమార్ ,సొల్లుసురేందర్ ,శేఖర్ గౌడ్,రమణ రావు,గుమ్ముల అంజయ్య,కుడుకల లక్ష్మణ్,జుంబర్తి శంకర్,పుల్ల మల్లయ్య ,కొలగానీసత్యం,రవి,వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా పడిపూజ,జ్యోతి దర్శనం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మకర సంక్రాంతి మకరజ్యోతి సందర్భంగా ఆలయంలో ఆలయ ట్రస్ట్, అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో కేరళలోని అయ్యప్ప ఆలయం లో జరిగిన మకరజ్యోతి దర్శనం 6గం 45 ని"ఖి జరిగిన జ్యోతి దర్శన అనంతరం స్థానిక ఆలయంలో స్వామివారికి అయ్యప్పస్వాము లచే పద్దెనిమిది మెట్ల పూజ నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు తదుపరి భక్తులకు అల్పాహారంను అంద చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీబండపెల్లి లక్ష్మీపతి శర్మ త్రీపాటి ఆలయ ట్రస్ట్ సభ్యులు ,భక్తులు పాల్గొన్నారు